www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 355 | శుక్రవారం, 22 మే, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 355 | FRIDAY, MAY 22, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## సోలార్ ఎనర్జీ నిల్వ.. సింగరేణికి సిరులు!

• మిగులు సోలార్ విద్యుత్‌కు విలువ తెచ్చిన సింగరేణి • సోలార్ విద్యుత్ను నిల్వ చేస్తున్న బీఈఎసఎస్ • తొలి అతిపెద్ద ప్రాజెక్టు సింగరేణిలో ఏర్పాటు

2 లో..

## కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం

• రైతులు పిట్టల్లా రాలుతున్నా ధాన్యం కొనరా • ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడండి సిఎం గారు • 23న జరిగే కేబినేట్ భేటీలో అయినా చర్చించండి • సిఎం రేవంత్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ బహిరంగ లేఖ



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే21:

పంట కొనుగోళ్ల సంక్షోభంపై ఎన్నాళ్లీ మొద్దునిద్ర ముఖ్యమంత్రి గారూ అని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేబినెట్ విటింగ్‌లోనైనా కళ్లు తెరవండి అని హితవు పలికారు. రైతుల ప్రాణాలు పోతున్నా.. పంటలు కొనరా..? కొనుగోలు కేంద్రాల్లో కుప్పకూలుతున్నా కనికరించరా అని మండిపడ్డారు. ధాన్యం తగలబెట్టుకుంటున్నా తండ్లాట తీర్చరా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.కొనుగోలు కేంద్రాల్లో ఈ మరణ మృదంగమేంటని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు లేదు.. రాస్తారోకో జరగని రహదారి లేదని అన్నారు. ఇవాళ బూతులు తిడుతున్న రైతులే.. రేపు వాతలు పెడతారని హెచ్చరించారు. కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు రైతు చేతిలోనే కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. రైతుకు రక్షణగా కేసీఆర్ అమలుచేసిన ఒక్కో పథకానికి గత రెండేన్నరేళ్లుగా పాతరేసిన విరు వి చేతకానితనంతో అన్నదాత వెన్నువిరిచారు.ఇవాళ వి అరాచక పాలన ఆనవాళ్లు పరాకాష్టకు చేరాయి. అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే దిక్కులేక రెండునెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆర్థనాదాలు చేస్తున్నారు. చేతకాని వి సర్కారు నిర్వాకం వల్ల తెలంగాణ వ్యాప్తంగా ఏ మలన చూసినా ఈరోజు రైతులు నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలతో హోరెత్తిస్తున్నారు. పంట అమ్ముకుందామనే ఆశతో వచ్చిన రైతులు రోజుల తరబడి పడిగాపులు పడలేక కొనుగోలు కేంద్రాల్లోనే గుండెపగిలి కుప్పకూలుతున్నా వి సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదు. 70 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో వికున్న శ్రద్ధలో ఒక్క శాతం రైతులపై పెట్టి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. వి కుర్చీని కాపాడుకోవడానికి ఢిల్లీకి మటలు మోయడం తప్ప రైతులు తెచ్చిన మిగతా 2లో..



## కేటీఆర్‌ది శాడిజమే

• కేటీఆర్ అసలు మనిషేనా!? • బాలికను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తారా!? • బండి సంజయ్‌కు, కేటీఆర్‌కు మధ్యన ఏదో పంచాయితీ ఉన్నట్లుంది • కేటీఆర్ జడ్జిగా.. ప్రవీణ్‌కుమార్ దర్యాప్తు అధికారిగా శిక్షలు కూడా వేసేశారు • డ్రగ్స్‌తో దొరికిన బావమరిది, పార్టీ మాజీ ఎమ్మెల్యే గురించి మాట్లాడలేదేం!? • బీఆర్ఎస్ వాళ్లు మనుషులేనా? రైతు మృతదేహం దగ్గర నవ్వుతూ సెల్ఫీలా!? • బీఆర్ఎస్ అనుకూల మిల్లర్లు, నేతలు ధాన్యం లారీ లోడ్ దించనీయడం లేదు • బీఆర్ఎస్‌ది ఆర్గనైజ్డ్ క్రైం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపాటు • అమ్మాయి దుస్తుల గురించేనా.. అబ్బాయిల పెంపకాన్ని ప్రశ్నించరా?: మీనాక్షి



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 21:

"కేటీఆర్ అసలు మనిషేనా!? రాజకీయాన్ని, సమస్యను వేరుగా చూడాలి. రాజకీయంగా నాతో కొట్లాడాలి. కానీ, మైనర్ బాలికను అడ్డు పెట్టుకుని రాజకీయం చేయడమేంటి!? బాలికను అడ్డం పెట్టుకుని ఏదో చేయాలనే శాడిజం ఏంటి!? ఇది ముమ్మాటికీ శాడిజమే" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మనిషికి ఉండాల్సిన కనీస విలువలు గానీ, మానవత్వం గానీ బీఆర్ఎస్‌కు, ఆ పార్టీ నాయకులకు లేవని, వాళ్లు అసలు మనుషులుగా కూడా వ్యవహరించడం లేదని మండిపడ్డారు. వరి వేస్తే ఉరి అని చెప్పినవాళ్లు ఇప్పుడు సిగ్గు లేకుండా రైతుల కల్లాల దగ్గరకు వెళ్తున్నారని, పైగా మరణించిన రైతు దగ్గర నవ్వుకుంటూ సెల్ఫీలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. వాళ్ల దగ్గర దొంగ సొమ్ము చాలా ఉందని, రైతు కుటుంబానికి ఎంతో కొంత సాయం చేయవచ్చని, అయినా చేయడం లేదని తప్పుబట్టారు. సాయం చేయకపోగా ఈ శవ రాజకీయాలు ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి వివేక్‌తో కలిసి గురువారం సచివాలయంలో ఆయన విలే కరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. ఇటీవల రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన మైనర్ బాలిక మిగతా 2లో..

## కార్మికులకు శుభవార్త

• కనీస వేతనాలు అమలుకు నిర్ణయం
• కేబినేట్ సబ్‌కమిటీ నిర్ణయాలకు ఆమోదం
• లబ్ధిపొందనున్న 1.11 కోట్ల మంది కార్మికులు
• బండి తనయుడు భగీరథను పోలీసులే అరెస్ట్ చేశారు
• కెటిఆర్ ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నాడన్న భ్రమలో ఉన్నారు
• విడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి



## వైభవంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

• కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి రాక • పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్‌బాబు • పుష్కరస్నానమాచరించిన గవర్నర్ దంపతులు



కాళేశ్వరం, (వార్త వేదిక సూర్య)-మే 21:

సరస్వతీ నది అంత్య పుష్కరాలు వైభవంగా ఆరంభమయ్యాయి. గురువారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను ప్రారంభించారు. వీరంతా తొలుత పుష్కరస్నానం ఆచరించి ప్రారంభించారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహిస్తోంది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. సర స్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించే వారు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులను 300కు మిగతా 2లో..





## పర్యాటక రంగానికి 'డిజిటల్' బూస్ట్

• ఇన్‌ఫ్లుయర్లు సామాజిక బాధ్యతతో తీసుకోవాలి • డ్రగ్స్, బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్‌పై చైతన్యం కల్పించాలి • త్వరలో 'ప్రభాత భేరి' సామాజిక చైతన్య కార్యక్రమం • ఉత్తమ టూరిజం క్రియేటర్లకు అవార్డులు, ప్రోత్సాహకాలు • 'తెలంగాణ పర్యాటక క్రియేటర్ల సమావేశం'లో మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 21:

'పర్యాటక రంగం కేవలం విహార యాత్రలకే పరిమితం కాదు.. అది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, యువతకు ఉపాధికి, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌కు శక్తివంతమైన సాధనం' అని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. డిజిటల్ వేదికల ద్వారా తెలంగాణ ప్రకృతి అందాలు, చారిత్రక వైభవం, సంస్కృతి సంపదను ప్రపంచానికి చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాపాలన ' ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 99 రోజుల కార్యాచరణను మిగతా 2లో..

## ఎంజేపి బ్రాండింగ్ క్రియేట్ చేయాలి

• విద్యార్థులకు సమగ్ర విద్యాబోధన జరగాలి • 8వ తరగతి నుండే నీట్ ,ఎంసెట్ తర్ఫీదు • 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు అభినందనలు • ఫలితాలు తక్కువగా వచ్చిన ప్రిన్సిపాల్ లకు హెచ్చరిక • పూలే గురుకుల పాఠశాలల ఫలితాలపై సవిక్షలో మంత్రి పొన్నం



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే21:

మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయాల పనితీరుపై మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం సవిక్ష సమావేశం నిర్వ హించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రిన్సిపాల్స్ ను అభినందించారు. ఫలితా లు తక్కువగా వచ్చిన గురుకుల విద్యాసంస్థలు కారణాలు సవిక్షించు కోవాలని ఆయన సూచించారు. వచ్చే విద్యాసంవత్సరం మంచి ఫలితాలు సాధించేలా పని చేయాలిని ఆయన అన్నారు. సవిక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు వచ్చే విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉండాలని ఆదిశగా అధ్యాపక బృందం పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువులతో పాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్, ఏఐ, తదితర అంశాలపై ఉన్నత స్థానాలకు ఎదిగేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలను అభిందించడంతో పాటు ఉత్తీర్ణత శాతం తక్కువగా వచ్చిన పాఠశాలల ప్రిన్సిపాల్ లను మందిలించారు. వచ్చే విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు రాబట్టాలని సూచించారు. గతంలో 327 స్కూల్ లలో 301 స్కూల్ లో ప్రైవేట్ భవనాల్లో ఉన్నాయని, ప్రభుత్వం విద్యకు ప్రధాన్యత మిగతా 2లో..

## జొన్న, మొక్కజొన్నలకు 'మద్దతు' ఇవ్వండి

• పీఎస్ఎస్ పరిధిలోకి తీసుకురండి • కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల వినతి

2 లో..



## కొనుగోళ్ల సమస్యతో.. రైతులెవరూ చనిపోలేదు!

### కేటీఆర్ వ్యాఖ్యలు పచ్చి అబద్ధం: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 21:



బీఆర్ఎస్ అంటేనే అబద్ధాల పార్టీ అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల సమస్యతో పది మంది రైతులు మృత్యువాత పడ్డారన్న బీఆర్ఎస్ నేత కేటీఆర్ మాటల్లో అణువంతైనా నిజం లేదని స్పష్టం చేశారు. ఈ అంశంపై కేటీఆర్ రాసిన లేఖపై గురువారం స్పందించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటివరకు రైతులెవరూ చనిపోలేదని మంత్రి ఉత్తమ్ మిగతా 2లో..

# కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం

(మొదటి పేజీ తరువాయి)

ధాన్యాన్ని కొనాలన్న సోయి మాత్రం వి లో కనిపించడం లేదు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద దాదాపు పదిమంది రైతులు వడదెబ్బకు తోడు సర్కారు చేసిన ద్రోహానికి తమ నిండు ప్రాణాలు కోల్పోయారు. ధాన్యం కుప్పలు వి అసమర్థతకు ప్రత్యక్ష సాక్ష్యాలు. విలువైన భూములను తెగనమ్మి వేలకోట్లు దోచుకోవాలన్న ఉత్సాహం తప్ప రైతుల పంటలను కొనాలన్న ధ్యాస వి లో ఏమాత్రం కనిపించడం లేదు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా అనేక జిల్లాల్లోని కొనుగోలు కేంద్రాల్లో రోజుకు కనీసం ఒక్కటంటే ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదు. చివరికి గన్నీ బ్యాగు కోసం రైతులే 50 రూపాయల చొప్పున డిపాజిట్ చేసే దుస్థితి తెచ్చినందుకు విరు, వి ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి.అన్నదాతలు అడుగడుగునా పడిగాపులు పడుతుంటే వాటిని వదిలేసి, పర్యాటక వారోత్సవాలు నిర్వహించాలన్న వి సర్కారుకు ప్రాధాన్యతలే కాదు, చివరికి పోయి కూడా లేదని తేలిపోయింది.కేసీఆర్ హయాంలో మడు నెల ముందు నుంచే పంటల కొనుగోలు ప్రణాళికలను పకడ్బందీగా అమలుచేసే వారు. గన్నీ బ్యాగుల నుంచి మొదలుకుని రైతుల ఖాతాల్లో పంట డబ్బులు సకాలంలో జమ అయ్యేదాకా నిరంతర సవిక్షలతో పర్యవేక్షించేవారు. కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి తమ పంటను కాపాడుకునేందుకు చివరికి టార్పాలిన్లు కూడా సమకూర్చలేని వి కాంగ్రెస్ సర్కారు ఉండి రైతులకు ఏం ప్రయోజనం అన్నారు.60 రోజులు గడిచినా కొనుగోలు కేంద్రాల్లో కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు మరణశాసనం రాసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రమంతా రైతుల నిరసనలు హోరెత్తుతున్న ఈ తరుణంలో 23న నిర్వహించే కేబినెట్ సమావేశంలోనైనా లెంపలేసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టండని కెటిఆర్ తన లేఖలో కోరారు.

# ఎంజేపి బ్రాండింగ్ క్రియేట్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వడంతో గురుకులాలు అద్భుతంగా పని చేస్తున్నాయనీ తెలిపారు. గురుకుల పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, ప్రభుత్వం మెస్ ఛార్జీలు కాస్మొటిక్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వం విద విశ్వాసంతో ,అధ్యాపకుల విశ్వాసంతో తమ పిల్లలను గురుకులాలకు పంపిస్తున్నారనీ తల్లిదండ్రుల కన్నా ఎక్కువగా ఉపాధ్యాయుల తోనే పిల్లలు సమయం ఇస్తారని తమ సొంత పిల్లల మాదిరి విద్యార్థులను చూసుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మంచైనా,చెడైనా అధ్యాపకులు దిక్సూచి అని తెలిపారు. 026‘27 సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని బీసీ సంక్షేమ శాఖ గురుకులాలు మరింత సమర్థవంతంగా విజయాలు సాధించాలనీ ఆకాంక్షించారు. ఎవరిని ఇబ్బంది పెట్టి పని చేయించుకోవడం లేదనీ పూర్తి స్థాయిలో విద్యా బోధన జరగాలనీ ఆదేశించారు.ప్రైవేట్ భవనాల్లో నెల వారి అ‘దదె కడుతున్నప్పటికీ మౌలిక సదుపాయాలు లేకపోతే కల్పించుకునే బాధ్యత ప్రిన్సిపల్ లది సూచించారు.టాయిలెట్స్, ఫ్యాన్స్,ఇతర మౌలిక సదుపాయాలు ఏం ఇబ్బందులు లేకుండా చూసుకోవాలనీ తెలిపారు.ఎంజేపీ గురుకులాలు అద్భుతంగా ఉండాలంటే అందరూ కలిసి సమిష్టి గా ఒక కుటుంబం లాగ పని చేయాలన్నారు.పిల్లల ఉజ్వల భవిష్యత్తు జ్ఞాపకులపై ఆధారపడి ఉందన్నారు. సమాజంలో ఏ విధంగా బతకాలి , డిసిప్లెన్, తల్లిదండ్రుల తో ఎలా వ్యవహరించాలి..పెద్దలతో ఎలా మాట్లాడాలి అని విద్యార్థులకు నేర్పించాలని సూచించారు.చిన్న చిన్న కారణాలతో గురుకులాల్లో సూసైడ్ జరుగుతున్నాయని విద్యార్థుల్లో మనో ధైర్యాన్ని కల్పించాలని వారిలో మోటివేటివ్ కల్పించాలన్నారు.జిల్లాలో ఉన్న స్కూల్స్ వారిగా సవిక్ష లు చేస్తూ వంద శాతం ఫలితాలు వచ్చిన స్కూల్స్ అభినందిస్తూ.. తక్కువ ఫలితాలు వచ్చిన స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలనీ సూచించారు. అధ్యాపకులంతాఎంజేపీ కి బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేయాలనీ పేర్కొన్నారు.పదవ తరగతి 98.45 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల సెక్రెటరీ సైదులు తో పాటు ప్రిన్సిపల్ లను అభినందించారు.500 పైన వచ్చిన మార్కులు 9788 మంది విద్యార్థులకు వచ్చాయనీ204 ఎంజేపీ గురుకులాలు 100 శాతం ఫలితాలు సాధించాయనీ సంతోషం వ్యక్తం చేశారు.65 స్కూల్స్ వెనుకబడి ఉన్నాయనీ ఆ స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలి ఉత్తీర్ణత తక్కువగా వస్తె మంచిది కాదనీ హెచ్చరించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 90.31 శాతం ,ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో 97.72 శాతం , ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం లో 85.80 శాతం, ఒకేషనల్ ప్రథమ సంవత్సరంలో 95.81 శాతం పాస్ శాతం ఉందని 900 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 4183 మంది విద్యార్థులు ,980 మార్కులు పైన 496 మంది విద్యార్థులు సాధించారనీ ఇంటర్మీడియట్ లో తక్కువ ఉత్తీర్ణత శాతం వచ్చిన గురుకులాలను హెచ్చరించారు.35 విద్యా సంస్థలు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాయనీ అభినందించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 8 విద్యా సంస్థలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయన్నారు.ఎంజేపీ లో చదివిన పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు నేరుగా ఇంటర్మీడియట్ తరగతులకు అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.గురుకుల పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు ఇంకా ఏమి అవసరమని ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు.

# వైభవంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహినిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ. కాగా, తెలంగాణలో తొలిసారి అంత్య పుష్కరాలకు సైతం ప్రాధాన్యమిచ్చి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయటం విశేషం. ఆది పుష్కరాల్లో నది స్నానం ఆచరించటం.. పితృతర్పణాలు ఇవ్వడం ఎలా ఫలితాలొస్తాయో.. అంత్య పుష్కర సమయంలోనూ ఆయా కార్యక్రమాలతో అవే ఫలితాలుంటాయని పండితులు చెబుతున్నారు.

# కేటీఆర్‌ది ముమ్మాటికీ శాడిజమే..

(మొదటి పేజీ తరువాయి)

పోక్సో కేసు విషయం గురించి సీఎం రేవంత్‌ను విలేకరులు అడగ్గా.. దానిపై ఆయన స్పందించారు. ''మైనర్ బాలిక వ్యవహారంలో ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారు. ఇది చాలా సున్నితమైన అంశం. దానిని కూడా రాజకీయం చేస్తున్నారు. బండి సంజయ్‌కు, కేటీఆర్‌కు మధ్యన ఏదో పంచాయితీ ఉన్నట్టుంది. దానిని పిల్లల మీద పెట్టి కేటీఆర్ రాజకీయం చేస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసమో వారే ఆలోచించుకోవాలి'' అని వ్యాఖ్యానించారు. బండి భగీరథ్‌ను అరెస్టు చేశామని పోలీసులు చెప్పారని, తాను దానినే నమ్ముతున్నానని తెలిపారు. పోలీసులను ఇంటికి పిలిచి అప్పగిస్తే దాన్ని సరెండర్ అంటారని, అప్పా జంక్షన్ దగ్గర నాకాబందీ నిర్వహి స్తున్న సమయంలో భగీరథ్‌ను అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తనకు చెప్పారని తెలిపారు. అరెస్టు చేశామని పోలీసులు చెబుతుంటే, సరెండర్ చేశామని సంజయ్ అంటున్నారని, అప్పా జంక్షన్ ఎవరి ఇల్లు అని ప్రశ్నించారు. భగీరథ్‌పై పోక్సో కేసు విషయంలో ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుందని, కానీ, కేటీఆర్ జడ్జిగా, ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ దర్యాప్తు అధికారిగా (ఐ.వో)గా వ్యవహరించి వాళ్లే శిక్షలు కూడా వేశారని తప్పుబట్టారు. ''ఈ కేసు చాలా సున్నితమైనది. ఎవరి పేర్లు చెప్పడానికి వీల్లేదు. బీఆర్ఎస్ నేతలు మాత్రం సదరు మైనర్ బాలికను రోడ్లపైకి తీసుకొస్తున్నారు. దాంతో, ఆ అమ్మాయి కుటుంబం ఆవేదన చెందుతోంది'' అని బండి సంజయ్ కొడుకు విషయంలో ఇంతస్థాయిలో మాట్లాడిన కేటీఆర్.. ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ తీసుకుని దొరికిన తన బావ మరిది విషయంలో ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లాలని ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ''దీపావళి పండుగ చేసుకుంటుంటే ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నిస్తూ, ఎదురు తిరిగారు. వాళ్ల పార్టీకి చెందిన మరో ఎమ్మెల్సీ కోడి పందేల్లో దొరికాడు. ఆర్థిక లావాదేవీలతో దుబాయ్‌లో చనిపోయిన తన మిత్రుడి గురించి కానీ, ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికి పోలీసులపై కాల్పులు జరిపిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గురించి కానీ ఎందుకు మాట్లాడడం లేదు!? పార్టీ మాజీ ఎమ్మెల్యేకి కనీసం నోటీసు కూడా ఇవ్వలేదు. పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదు. ఇంతకంటే సిగ్గు తప్పిన వ్యక్తులు ఉంటారా!? డ్రగ్స్‌తో దొరికి, పోలీసులపై కాల్పులు జరిపిన వ్యక్తి జాతిరత్నంలాగా కనిపిస్తున్నారని, ఇతరుల పిల్లలపై చట్టపరంగా చర్యలు తీసుకున్నా ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫామ్ హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికిన కేటీఆర్ బావమరిదికి ఎలా అయితే నోటీసు ఇచ్చామో, బండి భగీరథ్‌కు కూడా అదేవిధంగా నోటీసు ఇచ్చామని తెలిపారు. ''అమ్మాయి మేజర్ అని భగీరథ్ కరీంనగర్‌లో ఫిర్యాదు చేశారు. దాంతో, అమ్మాయి వయసు ఎంత, మేజరా,



మైనరా అని నిర్ధారించాల్సి వచ్చింది. అందుకోసం ఆస్పత్రికి, పాఠశాలకు వెళ్లడంతోపాటు ఆధార్ కార్డు పరిశీలించి, పదో తరగతి పత్రాలు చూసి.. అమ్మాయి మైనర్ అని నిర్ధారించాం. దాని ప్రకారమే చట్టపరంగా చర్యలు తీసుకున్నాం. కేటీఆర్ కోర్టులో ఆయన జడ్జిగా, ప్రవీణ్‌కుమార్ ఐవోగా చెబితే సరిపోతుందా!?'' అని మండిపడ్డారు. ప్రవీణ్‌కుమార్ ఇప్పుడు తీసేసిన తహశీల్దార్ అని, ఆయన ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని ఎద్దేవా చేశారు. ''మైనర్ బాలిక విషయంలో రాష్ట్రంలో ఇంత చర్చ జరుగుతుంటే ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ఎందుకు బయటకు రాలేదు!? ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని పార్టీలోకి చేర్చుకునేందుకు జగిత్యాల వరకు వెళ్లిన వ్యక్తి.. కేటీఆర్ చెబుతున్నదే నిజమైతే బాలిక విషయంలో ఎందుకు మాట్లాడడం లేదు!?'' అని ప్రశ్నించారు. ఇంకా కల్వకుంట్ల రాజ్యాంగంలోనే ఉన్నానని కేటీఆర్ అనుకుంటున్నారని, వాళ్ల నాన్న దిగిపోయి చాలాకాలం అయిందంటూ కేటీఆర్‌కు చురకలు అంటించారు.

### మళ్లీ ఇదో కొత్త దరిద్రం..!

విలేకరులతో మాట్లాడుతున్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశించి కొన్నిసార్లు టీఆర్ఎస్ అని, మరికొన్నిసార్లు బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. ఆ సందర్భంగానే.. ''టీఆర్ఎస్ అంటే ఇప్పుడు మళ్లీ కొత్త వాళ్లు వస్తారేమో. కొత్త సమస్య వచ్చిపడింది. ఇదొక కొత్త దరిద్రం మళ్లీ'' అని వ్యాఖ్యానించారు.

### బీఆర్ఎస్‌ది ఆర్గనైజ్డ్ క్రైమ్

రాష్ట్రంలో వరి కొనుగోలు ఇంకో 20 శాతమే ఉందని, దానిని కూడా సేకరిస్తామని సీఎం రేవంత్ చెప్పారు. తమ ప్రభుత్వం ఇప్పుడు కొనుగోలు చేసిన స్థాయిలో గడిచిన పదే ళ్లలో ఎప్పుడూ బీఆర్ఎస్ ధాన్యం కొనుగోలు చేయలేదని తప్పుబట్టారు. ''ధాన్యం కొనుగోలు పూర్తయ్యాక 72 గంటల్లోనే నిధులు రైతులకు అందిస్తున్నాం. బీఆర్ఎస్ హయాంలో 6-7 నెలలు పట్టేది. ధాన్యం లోడ్‌తో వెళ్లిన లారీల నుంచి దిగుమతి కాకుండా బీఆర్ఎస్ అనుకూల మిల్లర్లు వ్యవహరిస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు వెళ్లి ధాన్యాన్ని దించనీయడం లేదు. బీఆర్ఎస్ ఆర్గనైజ్డ్ క్రైమ్ చేస్తోంది'' అని మండిపడ్డారు. జనగణనలో కులగణన చేసిన రాష్ట్రంగా.. దేశానికి దిక్సూచిగా తెలంగాణ నిలబడిందని, ఇది రాష్ట్రానికి దక్కిన గౌరవమని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. ఇప్పుడు సుప్రీం కోర్టు కూడా జనగణనలో కులగణన చేయాల్సిందేనని చెప్పిందని, జనగణనలో కులగణనను చేర్చి దేశంలో ఏ జనాభా ఎంత ఉన్నారనే లెక్కలు తేల్చి వారి సంక్షేమం, ఉద్యోగ, ఉపాధి, అభివృద్ధిలో వారికి సముచిత స్థానాన్ని కల్పించాలని డిమాండ్ చేస్తున్నా మని డిమాండ్ చేశారు.

# కార్మికులకు శుభవార్త

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 21:

కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో విడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయా రని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్, సెవి స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మడు భాగాలుగా విభజించాం. జోన్‘1లో మున్సిపల్ కార్పొరేషన్స్, జోన్‘2లో మున్సిపాలిటీలు, జోన్‘3లో గ్రావిణ ప్రాంతాలను తీసుకుని కనీసవేతనం నిర్ణయించాం అన్నారు. అన్‌స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు పెంచాం. సెవి స్కిల్డ్ కేటగిరీలో రూ.13,152 నుంచి రూ.17 వేలకు.. స్కిల్డ్ కేటగిరీలో రూ.13,772 నుంచి రూ.18,500కు పెంచాం. హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలవుతుందని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది. గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది. మా ప్రభుత్వం బాధ్యతతో వారి ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది. కార్మిక నాయకుడంటే వెంకటస్వామి గుర్తొస్తారు. ఆయన వారసుడిగా మంత్రి వివేక్ వెంకటస్వామి.. కార్మికుల సంక్షేమం కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు. యువతకు నేను ఒకటే సూచన చేస్తున్నా. ఐటీ, అమెరికా అనే ఆలోచనను వీడండి. ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థం. సాంకేతిక నైపుణ్యంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి ఇతర దేశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యనివర్సిటీని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తోంది. ఆ దిశగా యువత దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను, దేశాల మధ్య యుద్ధాన్ని బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తోంది. అందుకే ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ధరలను రోజుకోసారి పెంచుతున్నారు. మా ప్రభుత్వం ప్రతి అంశాన్నీ దీర్ఘకాలిక దృష్టితో చూస్తుంది. అందుకే కార్మికుల కనీస వేతనం పెంపుపై నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ 80 శాతం పూర్తయింది. ఇంకా 20 శాతం మిగిలి ఉంది. ఆ ప్రక్రియ కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. బీఆరఎస్ నేతలు మానవత్వం మరిచిపోయి వ్యవహరిస్తున్నారు. రైతుల విషయంలో శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. రాజకీయాల కోసం మరీ ఇంత దిగజారి వ్యవహరిస్తారా?. నిజంగా రైతులపై ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. పోక్సో కేసులో బండి భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని అప్పగించి ఉంటే తమ ఇంట్లోనే అప్పగించి ఉండేవారు. పోక్సో కేసులో ఏదో సాధించినట్లు బీఆరఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఎన్నికల్లో ఓడించాలి.. అంతేకాని దిగజారి ప్రవర్తించొద్దు. కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ దొరికినా నోటీసు ఇచ్చి విచారించాం. బండి భగీరథ్ విషయంలోనూ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తున్నాం. పోక్సో కేసులో పోలీసులు ప్రొసీజర్ ప్రకారమే వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ ఇంకా కల్వకుంట రాజ్యాంగంలోనే ఉన్నానని అనుకుంటున్నారని అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ దిగిపోయి చాలా రోజులు అయ్యింది. పార్టీ విటింగ్ కోసం జగిత్యాలకు వెళ్లిన కేసీఆర్.. రాష్ట్రంలో ఇంత పెద్ద సంఘటన జరిగితే ఎందుకు బయటకు రాలేదు?. కులగణన విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. తెలంగాణ నిర్ణయాన్ని ఉన్నత న్యాయస్థానం సమర్థించడం మాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాం. తెలంగాణలో జనగణనతో పాటు కులగణన చేసి అన్ని వివరాలు ప్రజల ముందుంచాం. 'జనగణనలో కులగణన' విషయంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచింది. మోదీ ప్రభుత్వం తక్షణమే జనగణనలో కులగణన చేర్చి బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలి' అని అన్నారు.

# జొన్న, మొక్కజొన్నలకు 'మద్దతు' ఇవ్వండి

- పీఎస్ఎస్ పరిధిలోకి తీసుకురండి
- కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల వినతి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 21:

జొన్న, మొక్కజొన్న పంటలను ధరల మద్దతు పథకం (పీఎస్ఎస్) పరిధిలోకి తీసుకురావాలని, పొద్దుతిరుగుడు కొనుగోలు పరిమితిని 3,690 మెట్రిక్ టన్నుల నుంచి 15,262 మెట్రిక్ టన్నులకు పెంచాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. పీఎంఆర్‌కేవీవై, పీడీఎంసీ, ఎంఐడీహెచ్ పథకాల కింద తెలంగాణకు నిధుల కేటాయింపులు పెంచాలని కోరారు. గురువారం రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రితో తుమ్మల హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతులు, వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారానికి, పంటల కొనుగోలు, నిధుల అంశాలపై కేంద్ర సాయాన్ని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. హెర్బిసైడ్ టోలరెంట్ (హెచ్‌టీ) కాటన్‌పై జాతీయస్థాయిలో స్పష్టమైన విధాన నిర్ణయం తీసుకోవాలని, ఆయిల్ పామ్ రైతుల రక్షణకు చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రికి తుమ్మల విజ్ఞప్తి చేశారు. కేంద్ర నోడల్ ఏజెన్సీల ద్వారా 14.90 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న, 2.01 లక్షల మెట్రిక్ టన్నుల జొన్న కొనుగోళ్లకు అనుమతులు ఇవ్వాలని కోరారు. పొద్దుతిరుగుడు కొనుగోలు పరిమితిని 3,690 మెట్రిక్ టన్నుల నుంచి 15,262 టన్నులకు పెంచాలని చౌహాన్‌ను కోరారు. దీనికి స్పందించిన కేంద్ర మంత్రి.. ఈ సమస్యలన్నింటిపై త్వరలో సమగ్రంగా సమీక్ష నిర్వహించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కొనుగోళ్ల సమస్యతో.. రైతులెవరూ చనిపోలేదు!

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. 2025-26 యాసంగి సీజన్‌కు సంబంధించి.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన 8,575 కొనుగోలు కేంద్రాలకు 54.29 లక్షల టన్నుల ధాన్యం వచ్చిందని, ఇప్పటివరకు 46.21 లక్షల టన్నులు కొనుగోలు చేశామని వెల్లడించారు. ఈ ధాన్యానికి సంబంధించి 6.30 లక్షల మంది రైతులకు రూ.7,841 కోట్లు చెల్లించామని వివరించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు 13 వేల వాహనాలు వినియోగిస్తున్నామని చెప్పారు. కానీ కేటీఆర్ మాత్రం రైతులను తప్పుదోవ పట్టించేలా లేఖ రాశారని ఉత్తమ్ మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు, మిల్లర్లతో లాలూచీతో చెల్లింపుల్లో ఆలస్యం జరిగిన అంశాలను ఎవరూ మర్చిపోలేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ధాన్యం దిగుబడి, కొనుగోళ్లలో సరికొత్త రికార్డులు నమోదవుతుండటాన్ని తట్టుకోలేక కేటీఆర్ అక్కసు వెళ్లగక్కారని విమర్శించారు. రైతుకు గిట్టుబాటు ధర, సాగునీటి సరఫరాకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.

# పర్యాటక రంగానికి 'డిజిటల్' బూస్ట్

(మొదటి పేజీ తరువాయి)



వేగవంతం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక రంగానికి కొత్త ఊపునివ్వడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. పర్యాటక వారోత్సవాల సందర్భంగా బేగంపేట టూరిజం ప‘లాజాలో నిర్వహించిన 'తెలంగాణ పర్యాటక క్రియేటర్ల సమావేశం'లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఇన్‌ఫ్లుయెన్సర్లు ఇచ్చిన సలహాలు సూచనలు స్వీకరించి పర్యాటక రంగాన్ని మరింత మెరుగు పరుస్తామని చెప్పుతునే.. పర్యాటక ప్రమోషన్ తో పాటు ప్రజల్లో ముఖ్యంగా యువతలో సామాజిక స్పృహ కలిగించడానికి కృషి చేయాలని దిశానిర్ధేశర చేశారు. పర్యాటక ప్రాంతాల ప్రోత్సాహంతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. పర్యాటక రంగం ద్వారా వచ్చే ఆదాయాన్ని వైద్య, ఆరోగ్య, విద్యా రంగాల బలోపేతానికి, పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పారు. 'మన ప్రాంతాలను మనమే చూడకపోతే జీవితం సంపూర్ణం కాదు‘ అని పేర్కొన్న ఆయన.. తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఆర్థిక స్థోమత అడ్డంకి కాదన్నారు. అనవసర ఖర్చులను తగ్గించుకుని కుటుంబంతో కలిసి పర్యాటక ప్రాంతాల్లో గడపడం వల్ల మానసిక ప్రశాంతత, ఆనందం లభిస్తాయని సూచించారు. దేశ, విదేశీ పర్యాటకులతో పాటు స్వరాష్ట్ర ప్రజలు కూడా తెలంగాణ పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా సందర్శించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పర్యాటక ప్రాంతాల్లో స్వచ్ఛత, కనీస వసతులు, ఆధునిక టెంట్ వసతి సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని తెలిపారు. వినియోగంలో లేని హరిత మోటళ్లు, పర్యాటక భూములను ఆదాయ వనరులుగా మార్చే దిశగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. సోషల్ విడియా ఇన్‌ఫ్లుయర్లు కేవలం పర్యాటక ప్రమోషన్‌కే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని మంత్రి జూపల్లి సూచించారు. యువత.. గంజాయికి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు, బెట్టింగ్‌కు, ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వీటితో మానసిక రుగ్మతకు గురై బంగారు భవిష్యత్తును కొల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక, మానసిక రుగ్మతలను రూపుమాపేందుకు ఇన్ఫ్లు యెన్సర్లు తమ కంటెంట్ ద్వారా సామాజిక చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రభాత భేరి అనే సరికొత్త సామాజిక చైతన్య కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించబోతుందని, లఘు చిత్రాలు, నాటికలు, రంగస్థల ప్రదర్శనలు, వివిధ కళా రూపాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యచరణను అమలు చేయబోతున్నామని ప్రకటించారు. తెలంగాణ సంస్కృతి, వారసత్వం, ఆతిథ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంలో క్రియేటర్లు భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. పర్యాటక రంగ అభివృద్ధిలో భాగస్వాములయ్యే కంటెంట్ క్రియేటర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. తెలంగాణను ప్రపంచ పర్యాటక మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఉత్తమ ప్రతిభ కనబరిచే టూరిజం క్రియేటర్లకు ప్రభుత్వం తరపున అవార్డులు, ప్రత్యేక ప్రోత్సాహకాలు అందజేస్తామని మంత్రి జూపల్లి ప్రకటించారు. సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ నూతన మెటా ఖాతా, అధికారిక ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌ను మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. తెలంగాణ చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, హస్తకళలు, చేనేత, కలంకారీ కళా వైభవాన్ని ప్రతిబింబించే 'టైమ్‌లెస్ తెలంగాణ' వీడియోను ప్రదర్శించారు. కార్యక్రమంలో పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రంజిత్ నాయక్, ఎండీ గౌతమి, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ లక్ష్మి, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి, నిథమ్ డైరెక్టర్ వెంకట రమణ, సాహిత్య అకాడవి కార్యదర్శి బాలాచారి తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ ఎనర్జీ నిల్వ.. సింగరేణికి సిరులు..

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 21:

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు రాష్ట్రంలోనే తొలిసారిగా సింగరేణిలో ఏర్పాటు చేసిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ సత్ఫలితాన్ని ఇస్తోంది. పగటిపూట ఉత్పత్తి జరిగే సోలార్ విద్యుత్తులో వినియోగించబడని విద్యుత్తును ఉచితంగా గ్రిడ్ కు సరఫరా చేయకుండా, బ్యాటరీలో నిలువ చేసుకొని, అవసరమైనప్పుడు వాడుకునే అవకాశం కలిగించే ఈ వ్యవస్థ సింగరేణికి ఆర్థిక లబ్ది చేకూర్చుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు నాలుగు నెలల క్రితం మందమర్రి ఏరియాలోని 28 మెగావాట్ల సింగరేణి సోలార్ ప్లాంట్‌కు అనుబంధంగా 1 మెగావాట్ బ్యాటరీ ఎనర్జీ సిస్టమ్ నెలకొల్పడం జరిగింది. ఇందు కోసం రూ.2.5 కోట్లను యాజమాన్యం వెచ్చించింది. రాష్ట్ర ప్రభుత్వం సౌర విద్యుత్తుకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని సింగరేణితో సహా పలు రాష్ట్ర సంస్థలు సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నాయి. సింగరేణి సంస్థ ఇప్పటికే 8 చోట్ల 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప‘లాంట్లను ఏర్పాటు చేసింది. వీటిలో 147 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను ఓపెన్ యాక్సెస్ ప్లాంట్లుగా, మిగిలిన 98.50 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్ ను ఇన్ హౌజ్ ప్లాంట్ Tగా గుర్తించి తెలంగాణ విద్యుత్తు గ్రిడ్డులకు అనుసంధానం చేసింది. ఈ ఇన్ హౌజ్ ్లంట్ ట్ల విద్యుత్తును కూడా తెలంగాణ విద్యుత్ శాఖ గ్రిడ్లకు అనుసంధానం చేసినప్పటికీ విద్యుత్ ఒప్పందం ప్రకారం ఇక్కడ స్థానిక అవసరాలకు వాడగా మిగిలిన విద్యుత్తుకు మాత్రం తెలంగాణ డిస్కము ఎటువంటి చెల్లింపులు జరపదు. మిగులు విద్యు త్తును కేవలం ఉచితంగానే గ్రిడ్డుకు సరఫరా చేయాల్సి ఉంటుంది. ఈ విధంగా ఇన్ హౌస్ ప‘లాంట్ల నుండిరోజుకు వేలాది యనిట్ల మిగులు విద్యుత్తును ఎటువంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా గ్రిడ్ కు సరఫరా చేయడం జరుగుతోంది. అయితే ఈ మిగులు విద్యుత్తును కూడా సొమ్ము చేసుకోవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి సంస్థ రాష్ట్రంలోనే తొలిసారిగా ఒక మెగావాట్ సామర్థ్యం గల బీఈఎసఎస్ ను మందమర్రి ప‘లాంట్ లో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసింది. మందమర్రి లో గల 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ సమర్థంగా పనిచేస్తూ మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలలోని గనులకు, కాలనీలకు అవసరమైన విద్యుత్తును అందిస్తోంది. అయితే స్థానిక విద్యుత్తు అవసరాలకు సరిపోగా ఇంకా కొంత విద్యుత్తు మిగిలిపోతుంది.

# ఆదర్శ కాలనీలో మహిళా భవనం నిర్మాణం ఎప్పుడూ..?

- నిధులు మంజూరై ఆరు నెలలు గడిచినా ప్రారంభం కాని పనులు
- ప్రజా ప్రతినిధులు స్పందించి పనులు పూర్తి చేయాలి : కాలనీ వాసులు



మైలర్ దేవ్ పల్లి, మే 21 ( వార్త వేదిక సూర్య ) :

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ ఆదర్శ కాలనీలో మహిళా భవనం నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ఆరు నెలలు గడిచినా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడం స్థానిక మహిళల్లో ఆవేదనకు కారణమవుతోంది. మహిళల సమావేశాలు, స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల కోసం ప్రత్యేకంగా మహిళా భవనం నిర్మించాలని నిర్ణయించి నిధులు విడుదల చేసిన ప్పటికీ, పనులు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.మహిళా భవనం నిర్మాణం పూర్తయితే మహిళలకు సమావేశాలు, ఉపాధి శిక్షణలు, సామాజిక కార్యక్రమాలకు ఉపయోగకరంగా ఉంటుందని స్థానిక మహిళలు తెలిపారు. అయితే సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల నిర్మాణ పనులు ఆలస్యమ వుతున్నాయని వారు విమర్శించారు. ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం పనులు ముందుకు సాగడం లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు చొరవ తీసుకొని మహిళా భవనం నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## బస్తీ దవాఖాన ఏర్పాటుకు స్థలం చదును చదును చేపిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్

చౌటుప్పల్, మే 21 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలోని 10 వ వార్డులో బస్తి దవాఖాన నిర్మాణానికి గురువారం స్థలాన్ని చదును చేశారు. పేద ప్రజలకు ఆరోగ్యాన్ని మరింత అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం పదో వార్డుకు బస్తి దవాఖానను మంజూరు చేసింది. అందులో భాగంగా వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం దవాఖానకు కేటాయించిన స్థలాన్ని చదును చేశారు. త్వరలో నిర్మాణ పనులను చేపట్టనున్నట్టు వైస్ చైర్మన్ తెలిపారు. అదేవిధంగా 9 ,10, 11 వార్డు ప్రజలకు కూడా అందుబాటులో ఉండే విధంగా ఆస్పత్రి నిర్మాణం జరగనుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి భక్తి దవాఖాన నిర్మాణం చేస్తున్నామన్నారు. త్వరలో శంకుస్థాపన పనులు జరగనున్నాయన్నారు. తొందరగా నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు దవఖానను అందుబాటులోకి తీసుకురానున్నామని ఆయన తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు దీప రాజు పదో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలోజు శ్రీనివాస చారి, గోషిక కృష్ణ, కల్వకుంట్ల నరసింహ చారి తదితరులు ఉన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

చౌటుప్పల్ మే 21 వార్తా వేదిక సూర్య



ఆధునిక భారత రాజ్యంగా నిర్మాత స్వర్గీయ రాజీవ్ గాంధీ...... వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారులి...,

గురువారం రాజీవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజీవ్ స్మారక భవనం లో భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 36 వ, వర్ధంతి కార్యమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రపంచ దేశాల లో భారత దేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు సాంకేతిక విప్లవం కంప్యూటర్ యుగాన్ని తీసుకొచ్చారని . 21ఏళ్ల వయస్సు నుండి 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ అని. ఆయన బహుముఖ ప్రజ్ఞా శాలి అని ఇంద్రసేనారెడ్డి అన్నారు,

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, రాజీవ్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు జింద్రు అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం ఏ. ఖయ్యూం, కార్యదర్శి నల్ల నరసింహ, నాయకులు చింతల సాయిలు, ఆవుల యేసు దాసు, కంచర్ల జంగయ్య, మాదని గోపాల్, బండమీద ఎల్లయ్య, ఎండి. చాంద్ పాషా, ఉదారీ యాదయ్య , తదితరులు పాల్గొన్నారు.......

## నాగోల్ లో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ హాల్ సమావేశం

సికింద్రాబాద్, మే 21(వార్త వేదిక సూర్య)



నాగోల్ స్వాగత్ గ్రాండ్ హోటల్ లోని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ హాల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు, మల్కాజిగిరి సీపీ సుమతి, ఎమ్మెల్సీ వినయ్ కృష్ణ, హెచ్ఎండబ్ల్యూ ఎస్ఎస్.బి అధికారులు రాంకి పాల్గొన్నారు. అనంతరం ప్రజలకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల పై చర్చించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ... పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ ఆదిత్య దుర్గామాత పూజ మహోత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, మే 21(వార్త వేదిక సూర్య)

అధిక జ్యేష్ఠ పంచమి సందర్భంగా గురువారం అమీర్పేట్ కాంచనజంగా అపార్ట్మెంట్ లో శ్రీ ఆదిత్య దుర్గామాత పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క అమ్మవారి ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు, రేషన్ కార్డులు తక్షణమే మంజూరు చేయాలి





## -మాజీ కార్పొరేటర్ డా. హేమ సామల

సికింద్రాబాద్, మే 21(వార్త వేదిక సూర్య)

మాజీ కార్పొరేటర్ డా. హేమ సామల గురువారం లోయర్ ట్యాంక్ బండ్లోని తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పెన్షన్ దరఖాస్తు ఫారాలను అందజేయడానికి వెళ్లగా, తహశీల్దార్ అందుబాటులో లేకపోవడంతో గ్రామ పాలన అధికారి ఉపేందర్కు దరఖాస్తులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వృద్ధులు, ఒంటరి మహిళలు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకొని సంవత్సరం కాలంగా ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు.

ఇప్పటి వరకు పెన్షన్లు మంజూరు కాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఒంటరి మహిళ పెన్షన్ కోసం ఆధార్ కార్డు, భర్త మరణ ధృవపత్రం, కరెంట్ బిల్, బ్యాంక్ పాస్బుక్ జిరాక్స్ ప్రతులు సమర్పించాలని తెలిపారు. అలాగే వృద్ధాప్య పెన్షన్ కోసం ఆధార్ కార్డు, కరెంట్ బిల్, బ్యాంక్ పాస్బుక్ జిరాక్స్తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

దరఖాస్తు ఫారాలను మాజీ కార్పొరేటర్ కార్యాలయం లేదా తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఇప్పటికే పెన్షన్ పొందుతున్న వారు ముషీరాబాద్ మండల తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న కంటి స్కానింగ్ను తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు స్కానింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలన అధికారి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సికింద్రాబాద్లోని సివిల్ సప్లై కార్యాలయంలో అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి చాముండేశ్వరిను కలిసి, అర్హులైన వారికి ఎలాంటి జాప్యం లేకుండా రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# వాక్ ఫర్ వాటర్ కార్యక్రమంలో రిజర్వాయర్ల పరిశీలన



## ప్రజా ధనంతో నిర్మించిన నీటి ప్రాజెక్టులు ప్రజలకు ఎందుకు అందుబాటులోకి రావట్లేదని బీఆర్ఎస్ నేతల ప్రశ్న

మైలర్ దేవ్ పల్లి, మే 21 ( వార్త వేదిక సూర్య ) :

వాక్ ఫర్ వాటర్ కార్యక్రమం కొనసాగింపు చర్యల్లో భాగంగా గురువారం బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు ఎల్ఐసీ కాలనీ శ్మశానవాటిక వద్ద ఉన్న 1 ఎంఎల్డీ సామర్థ్యం గల రిజర్వాయర్ను పరిశీలిం చారు. ప్రజా ధనంతో నిర్మించిన ఈ రిజర్వాయర్కు రూ.3 కోట్ల 68 లక్షలు ఖర్చు చేసి 2014 డిసెంబర్ 3న ప్రారంభోత్సవం నిర్వహించి నప్పటికీ ఇప్పటికీ ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడం ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శన మని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వారం నిర్వహించిన వాక్ ఫర్ వాటర్ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో జడిసి ఆలకాపూర్ స్పోర్ట్స్ పార్క్లోని 2.5 ఎంఎల్డీ రిజర్వాయర్ నుంచి కేవలం రెండు రోజుల పాటు మాత్రమే తూతూ మంత్రంగా నీటి సరఫరా చేసి చేతులు దులుపు కున్నారని స్థానికులు ఆరోపించారు. వాస్తవానికి ఈ రిజర్వాయర్ ద్వారా ఆలకాపూర్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాలకు సంపూర్ణంగా నీటి సరఫరా చేయగల సామర్థ్యం ఉన్నప్పటికీ ప్రజలకు తగిన విధంగా నీరు అందించడం లేదని పేర్కొన్నారు.

అదే విధంగా పార్కులో పిల్లలు ఆడుకునేందుకు అవసరమైన ఆట వస్తువులు ఏర్పాటు చేసి, మరోవైపు "పార్కులోకి రావద్దు, వస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం" అంటూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నించారు. దీనిపై సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



జలమండలి అధికారులు రిజర్వాయర్ల ద్వారా నీటి సరఫరా చేయకుండా నెతాజీ పార్క్, సెక్రటేరియట్ కాలనీ ప్రాంతాల నుంచి 250 నీటి ట్యాంకర్ల ద్వారా డబ్బులు వసూలు చేస్తూ నీటిని సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా వనరులను వినియోగించకుండా ట్యాంకర్లపై ఆధారపడటం ప్రజాస్వామ్య విధానాలకు విరుద్ధమని విమర్శించారు. ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో కృష్ణారెడ్డి కాలనీలోని 1 ఎంఎల్డీ సామర్థ్యం గల రిజర్వాయర్ను పూర్తిగా నిరుపయోగంగా వదిలే యడం అధికారుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతోందని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే స్థానిక ఎమ్మెల్యే పార్టీ మారారని చెప్పుకునే నాయకులు వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని, ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకోవాలని బీఆర్ఎస్ నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మనికొండ, నెక్నంపూర్ నాయకులు సీతారం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, గోరుకంటి విఠల్, షేక్ ఆరిఫ్, భాను చందర్, సుమనళిని, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్లో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పర్యటన

మైలర్ దేవ్ పల్లి, మే 21 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్లోని ఐసిఐఆర్ కేంద్ర వ్యవసాయ శాఖకు చెందిన మిల్లెట్స్ పరిశోధన కేంద్రాన్ని కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ అధికారిక పర్యటనలో భాగంగా సందర్శిం చారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ స్థానిక బీజేపీ నాయకులు, గోల్కొండ గోషామహల్ జిల్లా ప్రభారి వై శ్రీధర్ జీ, బాబురావు, బి ధీరజ్ యాదవ్, పి రవీందర్ తదితరులు కలిసి కేంద్ర మంత్రివర్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం మిల్లెట్స్ పరిశోధన కేంద్ర ప్రాంగణంలో కేంద్ర మంత్రి మొక్కలు నాటి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి మిల్లెట్స్ పరిశోధనలు ఎంతో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు.

## ఇన్యూమరేటర్కు కుటుంబ వివరాలు తెలిపిన మాజీ కౌన్సిలర్ ఉషారాణి

మైలర్ దేవ్ పల్లి, మే 21 ( వార్త వేదిక సూర్య ) :




తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా రాష్ట్రవ్యాప్తంగా జనగణన సర్వే కార్యక్రమం ప్రారంభమైంది. జనాభా లెక్కల సేకరణలో భాగంగా బీఎల్వోలు ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేస్తున్నారు. లేఅవుట్ మ్యాప్స్ ఆధారంగా తమకు కేటాయించిన ఇండ్లను గుర్తిస్తూ డిజిటల్ మ్యాపింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్నారు.

జనగణన సర్వే ద్వారా రాష్ట్రంలోని జనాభా, కుటుంబాల పరిస్థితులు, నివాస వివరాలు తదితర అంశాలను ఖచ్చితంగా నమోదు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలు సరైన వివరాలు అందించి సర్వే విజయవంతానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జనాభా లెక్కల సేకరణలో భాగంగా ఇన్యూమరేటర్ విష్ణువర్ధన్కు మాజీ కౌన్సిలర్ ఉషారాణి కుటుంబ వివరాలను తెలియజేశారు. ప్రజల సహకారంతో సర్వేను సమర్థవంతంగా పూర్తి చేస్తామని అధికారులు వెల్లడించారు.

## ఈఏపీసెట్లో 30వ ర్యాంక్ సాధించిన కార్తిక్కు ఘన అభినందనలు

మైలర్ దేవ్ పల్లి, మే 21 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ఆల్మాపూర్ టౌన్షిప్ ప్రశాంతి నగర్ కాలనీకి చెందిన విద్యార్థి కార్తిక్ ఈఏపీసెట్లో 30వ ర్యాంక్ సాధించి ప్రాంతానికి గర్వకారణంగా నిలిచాడు. విద్యలో ప్రతిభ కనబరిచి ఉన్నత ర్యాంక్ సాధించిన కార్తిక్ను స్థానిక ప్రజలు, నాయకులు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కస్తూరి నరేందర్, పార్టీ అధ్యక్షుడు జితేందర్ , కిరణ్ , పురుషోత్తం , యలాల నరేష్ , ముత్యాలు కలిసి కార్తిక్ తల్లిదండ్రులను స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్తిక్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని ఆకాంక్షిస్తూ, అతని సాధన యువతకు ఆదర్శంగా నిలవాలని నాయకులు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు కార్తిక్ విజయంపై హర్షం వ్యక్తం చేశారు.

సంచిక: 355 వార్త వేదిక సూర్య
హైదరాబాద్ శుక్రవారం, మే 22, 2026



## మైలర్ దేవ్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు అంకేం రాఘు యాదవ్

మైలర్ దేవ్ పల్లి, మే 21 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బీఆర్ఎస్ డివిజన్ యువజన అధ్యక్షుడు అంకేం రాఘు యాదవ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అవసరమైన మౌలిక వసతు లపై అక్కడి వైద్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.ఆసుపత్రి డాక్టర్‌తో కలిసి వివిధ విభాగాలను పరిశీలించిన రాఘు యాదవ్, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక ప్రజలకు సమయానికి వైద్య సేవలు అందిం చడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రంలో అవసరమైన సదుపాయాలపై సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రవాణాదారులకు కౌన్సిలింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, మే 21 (వార్తా వేదిక సూర్య )







ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఇసుక రవాణా ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారితో ప్రత్యేక కౌన్సిలింగ్ సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు, కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం తో ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరిగిందన్నారు. 2024 సంవత్సరంలో ఇసుక ద్వారా ప్రభుత్వానికి రూ.35 కోట్ల ఆదాయం వచ్చిందని, 2025 సంవత్సరంలో అది రూ.43 కోట్లకు పెరిగిందన్నారు. ప్రస్తుతం 2026 సంవత్సరంలో ఇప్పటివరకు ఇసుక ద్వారానే ప్రభుత్వానికి రూ.83 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లా పరిధిలో ఈ సంవత్సరం ఇప్పటివరకు దాదాపు 196 అక్రమ ఇసుక రవాణా కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణా పై అత్యంత సీరియస్‌గా ఉందని, చట్ట వ్యతిరేకంగా ఇసుక తరలింపుకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా ఇసుక తరలించడం, అధిక లోడ్‌తో వాహనాలు నడపడం, నకిలీ బిల్లులతో రవాణా చేయడం వంటి చర్యలు నేరమని తెలిపారు. రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా ఇసుక తరలింపుపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు.

ట్రాక్టర్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా గురించి సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. అక్రమ ఇసుక రవాణా కేసుల్లో ఎలాంటి పైరవీలు, సిఫార్సులు నడవవని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జిల్లాలో సహజ వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు,రూరల్ సీఐ పి.ఎన్.డి ప్రసాద్, ఎస్.ఐ లు లక్ష్మయ్య, కృష్ణయ్య ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ప్రత్యేక అవగాహన సమావేశం



### ఓటర్ జాబితా శుద్ధితో ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది : రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలర్ దేవ్ పల్లి, మే 21 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి కాటేదాన్ ప్రాంతంలోని బీజేపీ పార్టీ కార్యాల యంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్ఐఆర్ సహ ఇంచార్జ్ పొన్న వెంకటరమణ, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర బీజేపీకార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎస్ఐఆర్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, రాజేంద్రనగర్ ఎస్ఐఆర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నేమోని మల్లేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్ఐఆర్ అనేది ఓటర్ జాబితాను సరిచేసే ప్రత్యేక తనిఖీ కార్యక్రమమని, దీని ద్వారా అర్హులైన ఓటర్లకే ఓటు హక్కు కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఫేక్ ఓట్లు తగ్గడంతో పాటు ఎన్నికల ప్రక్రియ పారద ర్శకంగా, న్యాయంగా నిర్వహించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం కావడానికి ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రతి బస్తీ, కాలనీలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలకు పలు సూచనలు, సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో రావుల భాస్కర్, సంతోష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, నవారు మురళీధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బి.నర్సింహ, మజర్ భాయ్, చి.ప్రభుదాస్, కొవ్వకుల బాబు, రామారావు, శేఖర్, ఎన్ను శంకర్ రెడ్డి, జి.శంకర్, కుర్మయ్య, యాదగిరి, రాంబాబు, రాజు స్వామి, భూషణ్ మధుసూదన్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రాళ్లగూడా రోడ్డు పనులకు వేగం

### - మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ ఇంచార్జ్ కార్తిక్ రెడ్డి చొరవతో అభివృద్ధి పనుల ప్రారంభం

మైలర్ దేవ్ పల్లి,మే 21 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని రాళ్లగూడా ప్రధాన రహదారి అభివృద్ధి పనులు వేగంగా కొనసాగు తున్నాయని స్థానిక బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా దెబ్బతిన్న రోడ్ల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టుండగా, సమస్యను గుర్తించిన మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి మరియు బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కార్తిక్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అధికారులతో సమన్వయం చేస్తూ అభివృద్ధి పనులను ప్రారంభించారని పేర్కొన్నారు.







రాళ్లగూడా ప్రధాన రహదారి రోజూ వేలాది మంది ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, వాహనదారులు ఉపయోగించే కీలక మార్గంగా ఉండటంతో రోడ్డు దెబ్బతినడం వల్ల ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని స్థానికులు తెలిపారు. వర్షాకాలంలో గుంతలు ఏర్పడి ప్రమాదాలకు దారి తీస్తుండగా, పలుమార్లు ప్రజలు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం ఆలస్యమైందని చెప్పారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తిక్ రెడ్డి స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో చర్చలు జరిపి పనులు ప్రారంభిం చేందుకు కృషి చేయడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ప్రస్తుతం రహదారి విస్తరణ, మరమ్మత్తు పనులు వేగంగా కొనసాగుతున్నాయని, పనులు పూర్తయితే రాళ్లగూడా ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని నాయకులు పేర్కొన్నారు. రోడ్డు అభివృద్ధితో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు స్థానిక కాలనీలకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాల ను ముందుకు తీసుకెళ్లడంలో బీఆర్ఎస్ నాయకత్వం ఎప్పుడూ ముందుం టుందని అన్నారు.ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎప్పటికప్పుడు స్పందిస్తూ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నారని కొనియాడారు. అదే విధంగా నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కార్తిక్ రెడ్డి సేవలను ప్రశంసించారు.అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో ముగిసే వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజా సమస్యలపై త్వరితగతిన స్పందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని ప్రజలు ఆకాంక్షించారు.

# రాజీవ్ గాంధీకి ఘన నివాళి



### మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ సేవా కార్యక్రమాలతో కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ నేతల నివాళులు

హైదరాబాద్ :- భారతరత్న, మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ మెడికల్ అండ్ హెల్త్ విభాగం డీసీసీ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ మంచిర్యాల జిల్లా చైర్మన్ డాక్టర్ చందన సుధాకర్ గన్నేర్ల ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, అవసరమైన వారికి పండ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ మంచిర్యాల జిల్లా చైర్మన్ డాక్టర్ చందన సుధాకర్ గన్నేర్ల పాల్గొని మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. యువతకు అవకాశాలు కల్పించడం, సాంకేతిక రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం, గ్రామీణాభివృద్ధికి కృషి చేయడం వంటి అనేక రంగాల్లో ఆయన చూపిన దూరదృష్టి దేశ ప్రగతికి బాటలు వేసిందన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. మహానేతల వర్ధంతులను కేవలం స్మరణ కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నిజమైన నివాళులు అర్పిస్తున్నామని పేర్కొన్నారు. "సేవే నిజమైన నివాళి" అనే భావనతో ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశామని చెప్పారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు రోగులకు పండ్లు అందజేస్తూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ విభాగం కమిటీ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం ప్రజాసేవ కార్యక్రమాలు కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.



## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు..

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

### పి.ఏ పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం, చిలకమర్రి గోడౌన్‌ను జిల్లా కలెక్టర్‌తో కలిసి పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, మే 21 (వార్తా వేదిక సూర్య )



పి.ఏ.పల్లి మండలంలోని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, చిలకమర్రి ధాన్యం నిల్వ గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ, తూకం విధానం, నిల్వ ఏర్పాట్లు, రవాణా సౌకర్యాలు, రైతులకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, రైతులకు చెల్లింపులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్రానికి వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణ కు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. రైతులు ఎటువంటి మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు.

వేసవి తీవ్రత దృష్ట్యా కేంద్రాల వద్ద తాగునీరు, నీడ, కూర్చునే సదుపాయాలు, ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కొనుగోలు నుండి మిల్లింగ్ వరకు ప్రతి దశలో పారదర్శకత, సమయపాలన ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, మల్లేపల్లి సీఐ నవీన్, ఎస్ఐ నరసింహ, సంబంధిత శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, ఐకేపీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## పాలకుర్తి నియోజకవర్గం పరిశీలకునిగా గొరిగే నర్సింహా కురుమ

హైదరాబాద్ సిటీ ఇంచార్జ్ శివ కుమార్ మే 21 (వార్త వేదిక సూర్య)



టిఆర్ఎస్ జెండా పండుగలో భాగంగా అన్ని జిల్లాలకు, నియోజకవర్గాలకు అధ్యక్షులు కల్వకుంట్ల కవిత ఇన్చార్జిలను, పరిశీలకులను నియమించడం జరిగింది. అందులో బాగంగా జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం పరిశీలకునిగా దేవరుప్పల మండలం చిన్నమడురు గ్రామానికి చెందిన గొరిగే నర్సింహా కురుమ ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాకు ఈ బాధ్యత కవిత అక్క కి ధన్యవాదాలు తెలుపుతూ మే 20 నుండి జూన్ 20 వరకు జరిగే జెండా పండుగలో గ్రామస్తాయి వరకు పార్టీ జెండాలు ఆవిష్కరించి కార్యక్రమాలను పెద్ద ఎత్తున విజయవంతం చేస్తాం అని. దాంతో పాటుగా పార్టీ విధానాలను, పాంచ జన్య నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని కోరారు.



## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ బీల్యనాయక్

దేవరకొండ మే 21 ( వార్తా వేదిక సూర్య ):-

గుడిపల్లి మండల పరిధిలోని చిలకమర్రి గ్రామానికి చెందిన కోమల్ల గోపి - సైదమ్మ గార్ల కుమార్తె కుమారుడు శృతి - శివ లా పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో భాగంగా నేడు కొండమల్లేపల్లి, చిలక మర్రి ప్రైమ్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని, చిన్నారులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్

వారితో పాటు దేవరకొండ మాజీ శాసన సభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ బి ఆర్ ఎస్ రాష్ట నాయకులు బిల్యా నాయక్ ఉన్నారు

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వల్లపు రెడ్డి,పరమేశ్ ,భాస్కర్ ,కోటేష్ ,రవి, తదితరులు పాల్గొన్నారు

## దేవత్ పల్లి ప్రీమియం లీగ్ మండల స్థాయి టడీపీల్ ఊ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన బి ఆర్ యస్ - దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్

దేవరకొండ మే 21 (వార్తా వేదిక సూర్య):-







నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం దేవత్ పల్లి తండ లో నిర్వహించిన మండల స్థాయి టడీపీల్ ఊ దేవత్ పల్లి ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ బి ఆర్ యస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్ తండ బి ఆర్ యస్ పార్టీ గ్రామ నాయకులు కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతర డీపీల్ సభ్యులు బి ఆర్ యస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్ గారిని శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ సరియ నాయక్ ,ప్రకాష్. నాయక్ ,శ్రీకాంత్, నాయక్ ,శోభన్ , లాచిరామ్, కిషన్ బోవోజి, బాధ్య నాయక్, దాస్రూ, మధు, నవీన్, వినోద్ ,చరణ్, హనుమంతు. నవీన్ నాయక్, గ్రామ పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గుడిపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి నా లక్ష్యం : సర్పంచ్ కొండ్రెడ్డి రాజశేఖర్ రెడ్డి

దేవరకొండ మే 21 (వార్త వేదిక సూర్య)



గుడిపల్లి మండల కేంద్రానికి చెందిన గురువారం రోజున గుడిపల్లి నుండి నడింబాయిగూడెం రోడ్డు గుంతలమయం కావడంతో మట్టి పనులు ప్రారంభించిన గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఒడిత్య నవీన్ గ్రామ ఉపసర్పంచ్ అరవపల్లి శ్రీనయ్య ఉమ్మడి మండల మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నరసింహ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి మాజీ ఉపసర్పంచ్ బోడ లక్ష్మమ్మ వార్డు సభ్యులు బోడ నాగరాజు వడ్లపల్లి మల్లారెడ్డి వర్కాల జైపాల్ రెడ్డి సామ రాంరెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# "జవాబుదారీగా మాట్లాడాలి - వాస్తవాలను గుర్తించాలి"




## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచన

నల్లగొండ బ్యూరో, మే 21 (వార్తా వేదిక సూర్య )

ఆనాడు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర శాంతి భద్రతలపై, ప్రజాస్వామ్య పరిస్థితులపై ఎన్నో విమర్శలు చేశారు. కానీ నేడు అవన్నీ ఆయన మర్చిపోయినట్టు, మాఫీ అయినట్టు మాట్లాడుతున్న తీరును చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఈరోజు తెలంగాణలో ప్రజాస్వామ్య వాతావరణం నెలకొల్పింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని వీరేశం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు వ్యక్తపరచుకునే అవకాశం కల్పించబడిందని తెలిపారు. ఆ నాడు ధర్నా చౌక్ ఎత్తి వేసింది ఆ ప్రభుత్వం ఐతే, ఈరోజు ధర్నా చౌక్‌ను పునరుద్ధరించి ప్రజాస్వామ్య హక్కులను తిరిగి తీసుకువచ్చింది ఈ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.

**మాజీ ఐ.పి.ఎస్ గా బాధ్యతాయుతంగా మాట్లాడాలి**

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక మాజీ ఐపీఎస్ అధికారిగా బాధ్యతాయుతంగా మాట్లాడాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పై అయన గడీల పాలన అని విమర్శించిన విషయాన్నీ గుర్తు చేస్తూ మళ్ళీ అదే పార్టీలో చేరి దళితుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టాల్సిన అవసరం ఏముంది అని వీరేశం ప్రశ్నించారు. బండి బగీరథ్ విషయంలో ముందు ఎఫ్ఐఆర్ నమోదు చేసి వెంటనే ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని, కేసు దర్యాప్తు చట్టపరంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. అసత్య ప్రచారాలతో తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయొద్దని హెచ్చరించారు.

**తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశానికే ఆదర్శం**

తెలంగాణ పోలీసులపై అనవసర విమర్శలు చేయడం తగదని, దేశంలోనే తెలంగాణ పోలీస్ వ్యవస్థ ఒక మోడల్‌గా నిలిచిందని వీరేశం కొనియాడారు.

ఈ రాష్ట్ర ఇంటెలిజెన్స్ వ్యవస్థ, పోలీస్ వ్యవస్థ పనితీరు దేశంలోని మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

**ప్రభుత్వం న్యాయబద్ధంగా వ్యవహరిస్తోంది**

మా ప్రభుత్వం న్యాయబద్ధంగా వ్యవహరిస్తోందని, ఎవరిపైనా పక్షపాతం లేకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయ ప్రయోజనాల కోసం మాట్లాడటం మానుకుని వాస్తవాలను గుర్తించాలని వీరేశం కోరారు.

# రాష్ట్ర ప్రభుత్వ సాధారణ బదిలీలు పూర్తి స్థాయిలో అమలు చేయాలి

## రాష్ట్ర పాలిటెక్నిక్ ఎస్. సి/ ఎస్.టి లెక్చరర్స్ అసోసియేషన్




నల్లగొండ బ్యూరో, మే 21 (వార్తా వేదిక సూర్య )

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని 01 మే 2026 నుండి 31 మే 2026 వరకు జనరల్ ట్రాన్స్‌ఫర్స్ చేపట్టడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర పాలిటెక్నిక్ ఎస్. సి/ ఎస్ .టి లెక్చరర్స్ అసోసియేషన్ పేర్కొంది. అయితే కొన్ని శాఖల్లో కొంతమంది ఉద్యోగులు సెన్సస్ డ్యూటీల పేరుతో బదిలీలు నిలిపివేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఎన్నికల డ్యూటీల సమయంలో మినహాయింపులు కోరుకునే కొందరు అధికారులు, ప్రస్తుతం సెన్సస్ డ్యూటీలను కారణంగా చూపిస్తూ బదిలీలు ఆపుకోవడం వల్ల సాధారణ ఉద్యోగులు నష్టపోతున్నారని తెలిపింది. ప్రభుత్వం జారీ చేసిన జనరల్ ట్రాన్స్‌ఫర్ మార్గదర్శకాల ప్రకారం 31 మే 2026 లోపు అర్హులైన అందరికీ తప్పనిసరిగా బదిలీలు పూర్తి చేయాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది. సెన్సస్ డ్యూటీలు ఉన్న ఉద్యోగులకు కూడా ముందుగా బదిలీలు చేసి, కొత్త స్థానాల్లో జాయిన్ అయిన తరువాత సెన్సస్ విధుల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని సూచించింది. ప్రస్తుతం బదిలీలు నిలిపివేస్తే ఒక సంవత్సరం లోపు రిటైర్మెంట్ కు చేరువలో ఉన్న ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతారని, దాదాపు 32 సంవత్సరాల సేవ అనంతరం వారికి ఇది చివరి బదిలీ అవకాశం కావడంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరింది. ముఖ్యంగా సాంకేతిక విద్యాశాఖలో ఇప్పటివరకు బదిలీల ప్రక్రియ ప్రారంభం కాకపోవడం వల్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న అనేక మంది ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని తెలిపింది. ముఖ్యమంత్రి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ (హయ్యర్ ఎడ్యుకేషన్) వెంటనే స్పందించి బదిలీల ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర పాలిటెక్నిక్ ఎస్. సి/ఎస్ .టి లెక్చరర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.

# విప్లవ వైతాళికుడు కామ్రేడ్ జెన్ను



## సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్

నల్లగొండ బ్యూరో, మే 21 (వార్తా వేదిక సూర్య )

సమ సమాజ స్థాపన లక్ష్యమే జీవితాశయంగా కృషిచేసిన విప్లవ వైతాళికుడు కామ్రేడ్ జెన్ను సార్ అని సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ అన్నారు. శాలి గౌరారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు, ప్రతిఘటన పోరాట యోధుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా విప్లవోద్యమ అగ్ర శిఖరం కామ్రేడ్ జలగం జనార్ధన్ అలియాస్ జెన్ను అలియాస్ జెన్నుభాయ్ 5 వ వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. వంగమర్తి వంతెన వద్ద హమాలీ కార్మికులు కామ్రేడ్ జెన్ను 5 వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించి సభ జరిపారు. ఈసభలో సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, పీ.ఓ.డబ్ల్యూ జిల్లా కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, అఖిల భారత రైతు - కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్) జిల్లా ఉపాధ్యక్షులు గజ్జి రవి, పి వై యల్ జిల్లా ఉపాధ్యక్షులు బండారు వెంకన్న లు పాల్గొని మాట్లాడుతూ.. పీడితులకు నాయకత్వం వహించి ఐక్యం చేశాడని అన్నారు. కామ్రేడ్ జెన్ను చిన్నతనంలోనే హేతువాద భావజాలం అలవర్చుకొని ప్రశ్నించడం నేర్చుకున్నాడని అన్నారు. గ్రామం లో దొరలు, పటేల్, భూస్వాముల ఆగడాలను, దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నించడంతో కామ్రేడ్ జెన్ను పై దాడులు చేసి అక్రమ కేసులు పెట్టడం తో విప్లవ మార్గాన్ని ఎంచుకోన్నాడని అన్నారు. చంద్ర పుల్లారెడ్డి చూపిన ప్రతిఘటన పోరాట సవ్వడి లో కదంతొక్కాడని కొనియాడారు. విప్లవ సిద్ధాంతాన్ని, కార్యాచరణ ను రెండు మెలవింపుగా కొనసాగించి ప్రజలకు నాయకుడయ్యాడని అన్నారు. 18 ఏండ్లు రహస్య జీవితశీ గడిపాడని తెలిపారు. పోలీసులు కనిపిస్తే కాల్చి వేయాలనే ఆర్డర్ తో జెన్ను ను హత్య చేయాలని రాజ్యం కుట్రలు చేసినా, నాటి రాజకీయ గుండాలు, సారా కాంట్రాక్టర్లు జెన్ను ను అంతమొందించాలని విశ్వ ప్రయత్నాలు చేసినా గుండె చెదరకూండా విప్లవోద్యమాన్ని కంటికి రెప్పలా కాపాడాడని అన్నారు. ఒకవైపు రాజ్యం మూకుమ్మడి దాడులు, మరోవైపు అనారోగ్య సమస్యలు తలెత్తినా చలించకుండా విప్లవోద్యమాన్ని నిలబెట్టాడని అన్నారు. ఊరూరా సారా, భూస్వామ్య వ్యతిరేక ఉద్యమం, జీతగాండ్ల సమ్మె, కూలీ రేట్ల పెంపు లాంటి పోరాటాలకు నాయకత్వం వహించాడని అన్నారు. తను నమ్మిన మార్క్సిజం- లెనినిజం - మావో ఆలోచన విధానం వెలుగు లో కడవరకు విప్లవ నిడారంబర జీవితాన్ని గడిపాడని తెలిపారు. జన్ను జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ యం యల్ న్యూడెమోక్రసీ నాయకులు బండారు వెంకన్న, కల్లూరి అయోధ్య, చింతల ప్రభాకర్, దేవరకొండ జానయ్య, బొల్లికొండ వెంకన్న, గంట పల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాలే తిలక్ రెడ్డి

దేవరకొండ మే 21 (వార్త వేదిక సూర్య ):-

చందంపేట మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన శ్రీమత శ్రీ పల్లా మానస రవీందర్ రెడ్డి గార్ల కుమార్తె కుమారుడు (ఆరాధ్య, అనురాగ్ రెడ్డి,) ల దేవరకొండ పట్టణంలోని శివ సాయి గార్డెన్ లో జరిగిన నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన జాలే తిలక్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాయితి రాజు, ఇప్ప ప్రవీణ్ రెడ్డి, ఇప్ప తిరుపతి రెడ్డి, గట్టు రాజేందర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు

## ముడావత్ లచ్చునాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన జాలే నరసింహారెడ్డి తిలక్ రెడ్డి

దేవరకొండ మే 21 (వార్తా వేదిక సూర్య):-



చందంపేట మండలంలోని ముర్పునూతల గ్రామ పరిధిలో పాతూరితండాకు చెందిన ముడావత్ లచ్చునాయక్ మృతి చెందిన విషయం తెలుసుకొని వారు అందుబాటులో లేని కారణంగా టెలిఫోన్ ద్వారా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించి స్థానిక నాయకులు ఇప్ప తిరుపతి రెడ్డి గారి ద్వారా దహన సంస్కారాల నిమిత్తం 5,000రూ,, అక్షరాల ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన పిసిసి సభ్యులు పిఏసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి తిలక్ రెడ్డి గార్లు

ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి, భాను, నగేష్, వెంకటేష్, దేవా, లాలు, సాయిరాం, మరియు తదితరులు పాల్గొన్నారు

## రేపు వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళనలు నిర్వహించాలి

### -దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ మే 21 (వార్త వేదిక సూర్య ):-




శుక్రవారం రోజున దేవరకొండ నియోజకవర్గంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆందోళనలు నిర్వహించాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిరసనగా కొనుగోలు కేంద్రాల వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేయనున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు



## అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్న టిప్పర్లను పట్టివేత

దేవరకొండ మే 21 (వార్త వేదిక సూర్య ):-

తేదీ 21. 5 .2026 రోజున చింతకుంట్ల గ్రామంలో అక్రమంగా ఎర్రమట్టి రవాణా జరుగుతున్నది అని సమాచారం రాగా చింతకుంట్ల గ్రామ శివారులోకి వెళ్లేసరికి రెండు టిప్పర్లు1.టా04ఖఊ1337 ప్ర,2.టా05ఖఫీ5707 లు ఎర్రమట్టి లోడుతో రాగా దానిని ఆపి తనిఖీ చేయగా దానికి ఎటువంటి అనుమతి పత్రాలు లేవు. మొదటి టిప్పర్ డ్రైవర్ కల్లు భూపాల్ రెడ్డి మరియు టిప్పర్ ఓనర్ అయిన వెంకన్న గౌడ్ , రెండవ ట్రిప్పర్ డ్రైవర్ అయినపురం వంశీ మరియు దాని ఓనర్ అయిన జానపాటీ రామకృష్ణ ఎటువంటి ప్రభుత్వ అనుమతులు చింతకుంట్ల గ్రామ శివారులోని బొంత వెంకన్న తండ్రి ముత్తయ్య గ్రామం చింత కుంట్ల గారి వ్యవసాయ భూమిలో అనుమతి లేకుండా టిప్పర్ల లో ఎర్రమట్టిని లోడ్ చేసుకుని కొండమల్లేపల్లి లో అమ్మడానికి వస్తుండగా పట్టుబడి చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది

## రామకృష్ణాపురం డివిజన్లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు

మహేశ్వరం మే 21 వార్త వేదిక సూర్య



మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ మండల్ ఉమ్మడి శ్రీరామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్, నేత, ఆధ్వర్యంలో భారత రత్న,మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ,35 వ వర్ధంతి వాసవి కాలనీ టిఎన్ఆర్ వైష్ణవి అపార్ట్మెంట్ ఎన్టీఆర్ నగర్ చౌరస్తా వద్ద రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ కన్వీనర్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావ్, శ్రీ ఖిల్లా మైసమ్మ టెంపుల్ చైర్మన్ సురేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి లింగస్వామి గౌడ్, మహమ్మద్, యాదవ రెడ్డి, రామకృష్ణ గౌడ్, పగడాల ఎల్లన్న , పెద్ద ఊర సైదులు, బొడ్డుపల్లి మహేందర్ , పగడాల శ్రీశైలం, పొట్టబత్తిని నగేష్, గుణగంటి రమేష్ గౌడ్, దోర్నాల చంద్రమౌళి, సందీప్, పొద్దుటూరు శ్రీనివాస్,రాజు నాయక్, ప్రేమ్ నాయక్, నరసింహ, శ్రీనివాస్ గౌడ్, యాదయ్య, నాను నాయక్, జహంగీర్, విప్లవ్ రెడ్డి, నగేష్ , సలీం, ధల్లీ ,పటేల్, టైగర్ శివలి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ మే 21 (వార్త వేదిక సూర్య):-




దేవరకొండ మండలం తూర్పుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బచ్చనబోయిన శ్రీను-నాగమణి దంపతుల కుమార్తె ఆరాధ్య మొదటి పుట్టినరోజు వేడుకలలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి -- మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో

# కార్మికులకు భారీ శుభవార్త




### తెలంగాణలో 12 ఏళ్ల తర్వాత కనీస వేతనాల సవరణ

### జూన్ 1 నుంచి కొత్త కనీస వేతనాలు అమలు -- 1.11 కోట్ల మందికి లబ్ధి

నల్లగొండ బ్యూరో, మే 21 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కనీస వేతనాల సవరణపై కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు 12 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాల సవరణ ప్రక్రియను పూర్తి చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా అన్ని 73 షెడ్యూల్డ్ ఉపాధి రంగాలకు కొత్త వేతన నిర్మాణాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.
జూన్ 1, 2026 నుంచి ఈ కొత్త కనీస వేతనాలు అమల్లోకి రానున్నాయి.
కనీస వేతనాల చట్టం--1948 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు కనీస జీవన ప్రమాణాలు, సామాజిక భద్రత కల్పించేందుకు వేతనాలను నిర్ణయించే అధికారం కలిగి ఉంది. సాధారణంగా ప్రతి ఐదేళ్లకు ఒకసారి కనీస వేతనాలను సవరించాల్సి ఉన్నప్పటికీ, 2006--2012 మధ్య జరిగిన సవరణ తర్వాత మరో సమగ్ర సవరణ చేపట్టలేదు. ఈ విషయాన్ని గురువారం తెలంగాణ సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి ఏ . రేవంత్ రెడ్డి కార్మిక ఉపాధి కల్పన మరియు గనుల శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి ప్రకటించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పలువురు శాసనసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తక్కువ వేతనాలు పొందుతున్న కార్మికుల వేతనాల పెంపునకు చర్యలు తీసుకున్నామన్నారు. గత పది సంవత్సరాల బి . ఆర్.ఎస్ ప్రభుత్వ కాలంలో కనీస వేతనాల సవరణ జరగలేదని పేర్కొన్నారు. కార్మికులకు సరైన వేతనాలు అందించినప్పుడే వారి ఉత్పాదకత పెరుగుతుందని, కార్మికుల సంతృప్తి ఉన్నప్పుడే పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయని మంత్రి తెలిపారు. కనీస వేతనాల కమిటీ చర్చల్లో పరిశ్రమల ప్రతినిధులు కూడా పాల్గొని, పెరుగుతున్న ఖర్చుల నేపథ్యంలో వేతనాల పెంపు అవసరమని అంగీకరించారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘంలో మల్లు భట్టి విక్రమార్క, దుద్దిల్లా శ్రీధర్ బాబు, మంత్రి వివేక్ వెంకటస్వామి సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీకి త్వరగా నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు.ఈ కొత్త కనీస వేతనాల నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా 1 కోటి 11 లక్షల మంది కార్మికులపై ప్రభావం చూపనుంది. ఇందులో సుమారు 75 లక్షల మంది అసంఘటిత కార్మికులు, 21 లక్షల మంది మధ్యస్థ నైపుణ్య కార్మికులు, 15.64 లక్షల మంది నైపుణ్య కార్మికులు ఉన్నారు. మొత్తంగా ఈ నిర్ణయం రాష్ట్ర కార్మికుల సంక్షేమానికి ఒక కీలక ముందడుగు కానుందని ప్రభుత్వం పేర్కొంది.

# భానుడి భగభగ





### ఉక్క పోతతో జనం ఉక్కిరిబిక్కిరి

### ఉదయం నుంచేభానుడు భగభగమంటున్నాడు.

### రెడ్ అలెర్ట్ జారీ

### అవసరమైతే తప్ప బా-యటికి రావొద్దని వైద్యులు హెచ్చరిక

రామన్నపేట మే 21 (వార్తా వేదిక సూర్య)

ఉమ్మడి యాదాద్రి భువనగిరి జిల్లాపై నిప్పులు కక్కుతున్నాడు. ఈ తరుణంలో ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయిలో నమోదవుతున్నాయి. ఉదయం నుంచే సూర్యుడు ప్రతాపం' చూపుతుండడంతో ప్రజలు బయటికి అవసరమైతే తప్ప బా-యటికి రావొద్దని వైద్యులు హెచ్చరిస్తున్నారు నిర్మానుషంగా రోడ్లు మారిపోతున్నాయి ఉమ్మడి జిల్లా నల్లగొండ సూర్యాపేట యాదాద్రి జిల్లాలో భానుడి ప్రతాపం చూపిస్తున్నాడు ఆ జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేశారు. . ఎండవేడిమి,ఉక్కపోతతో ఉడికి పోతున్నారు. అల్లాడి పోతున్నారు కొన్నిప్రాంతాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో తీవ్రఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు,రానున్న రోజుల్లో ఎండ మరింత దంచికొడుతుందని వాతావరణ శాఖ హెచ్చ రించింది. నల్లగొండ యాదాద్రి భువనగిరి సూర్యాపేట, జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఈనేపథ్యంలో ప్రజలు ఇంటి నుంచిఅడుగు బయటికి పెట్టేందుకు జంకుతున్నారు.

**జాగ్రత్తలు తీసుకోవాలి ..**

పని మీద బయటకి వెళ్లే వారితో పాటు ఇంట్లో వారు సైతం తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎండవేడిమి, ఉక్కపోత కారణంగా డీహైడ్రేషన్ సమస్య తలెత్తుందని, జ్వరం, వాంతులు, విరేచనాలు వచ్చే ప్రమాదముందని చెబుతున్నారు. ఈనేపథ్యంలో ప్రతి ఒక్కరూ నిత్యం 4-5 లీటర్ల నీళ్లు తాగాలని, పండ్ల రసాలు, మజ్జిగ వంటివి సేవించాలని సూచిస్తున్నారు. ఎండ తీవ్రత అధికంగా పెరగడం వలన ముఖ్యంగా శరీరంలో ఫ్లూయిడ్ లెవల్స్ పడిపో కుండా జాగ్రత్త తీసుకోవాలని, తేలికగా జీర్ణమయ్యే ఆహార పదార్థాలు తినాలని చెబుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధుల విషయంలో అత్యంత అప్రమత్తంగాఉండాలనిపేర్కొంటున్నారు.

**నిర్మానుష్యంగా రోడ్లు..**

ఎండల తీవ్రతతో జనం అల్లాడుతున్నారు. ముఖ్యమైన పని ఉంటేనే అడుగు బయట పెడుతున్నారు.ఉదయం 10 గంటల తర్వాత రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. రోజంతా కూలర్లు, ఏసీలు వినియోగిస్తుండడంతో మీటర్లు గిర్రున తిరుగుతున్నాయి. ఎండ తీవ్రతకు కూలర్లు, ఏసీల నుంచి పెద్దగా ఉపశ మనం ఉండడం లేదని ప్రజలు వాపోతున్నారు.

**రెడ్ అలర్ట్..**

కొద్దిరోజులుగా ఎండలు దంచి కొడుతున్నాయి. సాయంత్రం 6 గంటలు కూడా దాటినా భానుడి ప్రతాపం తగ్గడం లేదు. రాత్రి ఉష్ణోగ్రతలు సైతం 30 డిగ్రీలకు పైగా నమోద. వుతున్నాయి. ఉక్కపోత పగలూరాత్రి ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. ఇలాంటి తరుణంలో వాతావరణ శాఖ కీలక ప్రకటనచేసింది. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నదని వెల్లడించింది. యాదాద్రి భువనగిరి జిల్లా సూర్యాపేట, నల్లగొండ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.మరోవైపు, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులుసూచించారు. అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దని హెచ్చరిస్తున్నారు.

**అప్రమత్తత అవసరం ..**

**వైద్యుల సూచన..**

ఎండలు దంచికొడుతున్నాయి. వచ్చే ఐదురోజులు మరింతతీవ్రత పెరిగే అవకాశముంది. జిల్లా ప్రజలుఅప్రమత్తంగా ఉండాలి. అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు.ఉదయం, సాయంత్రం వేళ మాత్రమే బయటికి వెళ్లాలి. వడదెబ్బతగిలితే వెంటనే దవాఖానలో చేర్పించాలి. ఉప్పు నీరు, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, పుచ్చకాయ రసం,మజ్జిగ వంటివి ఎక్కువ మోతాదులోతీసుకోవాలి.



## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి

రామన్నపేట( వార్త వేదిక సూర్య ) మే 21

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35 వర్ధంతి సందర్భంగా రామన్నపేట పట్టణ కేంద్రంలో గురువారం నాడు రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ ఆధ్వర్యంలో నాయకులు పూలమాల లేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశంలో మొట్ట మొదటిగా టెక్నాలజీని పరిచయంచేశారని,సమాచార సాంకేతిక పితామహుడిగా పేరు పొందారని అన్నారు.యువత రాజకీయాల్లో రాణించాలని, ఆయన ఆకాంక్షించారు,దేశ భవిష్యత్ కోసం గాంధీ కుటుంబం త్యాగాలు చేసింది అని తెలిపారు.
ఈ కార్యక్రమానికి డిసిసి సెక్రెటరీ కొత్తపెల్లి అబ్రహం కుమార్, డిసిసి కార్యనిర్వాహణ కార్యదర్శి గుండాల నరసింహ, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల రాజిరెడ్డి, పున్న జగన్మోహన్, గుత్తా నర్సిరెడ్డి మొహమ్మద్ నాసర్, జెల్లా వెంకటేశం రామిని రమేష్, శంబాల వెంకన్న, ఉపసర్పంచ్ మోటే రమేష్,వార్డు సభ్యులు కొమ్ము శేఖర్, కొమ్ము రామస్వామి, మోటి మహేష్, బండ లింగస్వామి, గొరిగే శేఖర్, మొహమ్మద్ అంజత్, నకిరేకంటి సుదర్శన్,గోదాసు శ్రీమన్నారాయణ,ఎండి అక్రమ్,కేశవదాసు వెంకటేశం, మహమ్మద్ రిజ్వాన్ ఎండి జానీ గోపగోని సహదేవ ఈ నా లాయతుల్లా బేగ్ సైదాచారి కొమ్ము రాజు ఆముద లక్ష్మణ్ ఎర్ర శేఖర్ గౌడ్ బత్తుల నవీన్ బాలగోని గణేష్ వీరమల్ల లింగస్వామి కక్కిరేణి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నీర్నెములలో అధికారుల ఏకపక్ష ధోరణి నడవదు

### చట్టప్రకారం పాలన సాగాల్సిందే!

### నిబంధనలు ఉల్లంఘిస్తే కలెక్టర్‌కు ఫిర్యాదు..

### హైకోర్టులో పిల్ వేస్తాం: హనుమాన్ యూత్ హెచ్చరిక

రామన్నపేట (వార్త వేదిక సూర్య ), మే 20:



గ్రామ పంచాయతీల్లో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే సహించేది లేదని నీర్నెముల గ్రామ "హనుమాన్ యూత్ అసోసియేషన్" సభ్యులు మరియు గ్రామ బాధ్యతాయుత పౌరులు స్థానిక అధికారులను తీవ్రంగా హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 ప్రకారం గ్రామ సభల నిర్వహణ, పారదర్శకత, జవాబుదారీతనం అమలు చేయాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శికి అధికారికంగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ,చట్ట ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామ సభ నిర్వహించడం తప్పనిసరి అయినప్పటికీ, ప్రజా భాగస్వామ్యం కోసం, అభివృద్ధి పనుల వేగవంతం కోసం ప్రతి నెల గ్రామ సభ లేదా ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. సభ జరగడానికి 7 రోజుల ముందే ఊరిలో డప్పు చాటింపు వేసి, నోటీసు బోర్డు ద్వారా ప్రజలందరికీ సమాచారం అందించాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, దళిత బంధు, రైతు భరోసా వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ ప్రమేయం, రికమండేషన్లు నడవడానికి వీల్లేదని వారు తేల్చి చెప్పారు. అర్హులైన లబ్ధిదారులను గ్రామ సభలోనే, ప్రజలందరి సమక్షంలో బహిరంగంగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘాల ద్వారా వచ్చే నిధులు, జనరల్ ఫండ్ ఖర్చుల వివరాలను ప్రతి ఆరు నెలలకోసారి 'సోషల్ ఆడిట్' (సామాజిక తనిఖీ) ద్వారా గ్రామ సభలో ప్రజల ముందు ఉంచాలని చట్టాన్ని గుర్తు చేశారు.
గ్రామ సభల్లో పారదర్శకత కోసం ప్రతి సభను వీడియో రికార్డింగ్ చేయాలని, పనుల పురోగతిని తెలుపుతూ 'జియో-ట్యాగింగ్' మరియు డిజిటల్ ఆడిట్ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని అధికారులను కోరారు. అలాగే, ఏ సేవ ఎన్ని రోజుల్లో అందుతుందో తెలిపే "సిటిజన్ చార్టర్" బోర్డును పంచాయతీ ఆఫీస్ బయట ప్రజలకు కనిపించేలా పెద్ద బోర్డు రూపంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ వినతి పత్రంపై తీసుకున్న చర్యల వివరాలను సిటిజన్ చార్టర్ నిబంధనల ప్రకారం 15 రోజుల్లోగా తమ అసోసియేషన్‌కు రాతపూర్వకంగా సమాధానం ఇవ్వాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీవ్రం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు, బాధ్యతాయుత పౌరులు పాల్గొన్నారు.

# త్వరలో సహకార సంఘాల చైర్మన్ల ఎంపిక

**- మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**



**మహేశ్వరం మే 21 వార్త వేదిక సూర్య :** మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు, మహేశ్వరం, నాదర్గుల్, భాగ్యనగర్ ప్రాథమిక సహకార సంఘాల చైర్మెన్ మరియు 12 మంది డైరెక్టర్ల నియామక ప్రక్రియను త్వరలోనే చేపడతామని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచన్నగారి లక్ష్మారెడ్డి,తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సహకార సంఘాల అభివృద్ధికి కట్టుబడి పనిచేసే అర్హులైన నాయకులు, కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నియామకాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన వారు తమ సహకార సంఘం బ్యాంకు మెంబర్షిప్ కార్డు ప్రతితో పాటు పూర్తి వ్యక్తిగత వివరాలను తుక్కుగూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేయాలని కోరారు. మహేశ్వరం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సమయానికి తమ దరఖాస్తులు సమర్పించాలని కేఎల్ఆర్, పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు,

# ఎంపీడీవో శారదమ్మను సన్మానించిన కల్వకుల్ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ



**మహేశ్వరం మే 21 వార్త వేదిక సూర్య :** మహేశ్వరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎన్, శారదమ్మ, బుధవారం బాధ్యతలు స్వీకరించిన ఈ సందర్భంగా కల్వకోలు గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి, మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు, మండల పరిషత్ తమ వంతు సహకారం అందిస్తామని సర్పంచ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారం అభివృద్ధి కార్యక్రమాల అమలు, తాగునీరు, రహదారులు, వంటి, మౌలిక సదుపాయాలు మెరుగుదలకు ప్రత్యేక దృష్టించాలని కోరారు,

# వివోఏ లు ధర్నాకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**మహేశ్వరం మే 21 వార్త వేదిక సూర్య :** ఐ కె పి వివోఏ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు మహేశ్వరం మండలం కేంద్రంలో వివోఏలు చేస్తున్న ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన మద్దతు తెలియ జేయడం జరిగింది వివోఏ ల సమస్యలు కనీస వేతనం 26000 వేల రూపాయలకు పెంచాలని షర్పు ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని అర్హులైన వివోఏ లను సీసీలుగా పదోన్నతి కల్పించాలని వివోఏ లకు సాధారణ, ఆరోగ్య భీమా సౌకర్యం 20 లక్షల రూపాయలకు వర్తింపజేయాలని మరియు 58 జీవోను రద్దు చేయాలని వారు, కోరుతున్నటువంటి న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని కోరారు, ఇట్టి కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ . పిఏసి వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మాజీ పట్టణ అధ్యక్షులు దుద్దు క్రిష్ణ యాదవ్. మీద్దింటి సురేష్ . తేల్దిరి శ్రీశైలం యాదవ్. జెల్లా రాఘవేందర్ యాదవ్. గాజుల రాజు. తదితరులు పాల్గొనరు,

# వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**మోటకొండూరు/,మే 21 వార్త వేధిక సూర్య :-** యాదాద్రి భువనగిరి జిల్లా మూట కొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో వాటర్ ప్లాంట్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఆ తర్వాత రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మదర్ గౌడ్ ,ప్రజా ప్రతినిదులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండుసార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దుచేయాలి

**కొండమడుగు నరసింహ**
**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం**
**జిల్లా ప్రధాన కార్యదర్శి**



**వలిగొండ : మే 21 (వార్తా వేదిక సూర్య) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పిస్తూ రోజు కూలి 600 రూపాయలు పెంచాలని రెండుసార్లు ఫోటో తీసే విధానంను రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ,జిల్లా ఉపాధ్యక్షులు సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.

గురువారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న పని ప్రదేశంలో జరిగిన కూలీల సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘాలు వామపక్ష పార్టీల పోరాట ఫలితంగా 2005లో పార్లమెంట్లో చట్టం చేసి 2006 నుండి జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అమలులోకి వచ్చిందన్నారు నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చట్టాన్ని సక్రమంగా అమలు చేయకుండా బడ్జెట్ లో కేటాయించిన నిధులను దారి మళ్లిస్తూ క్రమక్రమంగా నిర్వీర్యం చేసే కుట్ర చేసిందని అందులో భాగంగానే ఇటీవల కాలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మారుస్తూ విబిజి రాంజీ చట్టాన్ని తీసుకొస్తుందన్నారు. ఈ నూతన చట్టంలో ఉపాధి హామీ కూలీలను క్రమంగా పనులకు దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 40% వాటాను కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాలని కుట్రపూరితమైన విధానాన్ని తీసుకొచ్చింది ఈ విధానంతో రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధులు చెల్లించని పక్షంలో కూలీలకు పనులు దొరికే పరిస్థితులు లేకుండా చేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు మరోవైపు పని ప్రదేశంలో ఉదయం ఒకసారి,మరో నాలుగు గంటల తర్వాత రెండవ సారి ఫోటో తీసే విధానాన్ని తీసుకొచ్చి వ్యవసాయ కూలీలకు ఈ పని పట్ల అపహస్యం కలిగించే విధంగా బిజెపి నేతృత్వంలో కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. నూతన విబిజి రామ్ జి చట్టాన్ని ప్రభుత్వం వెంటనే రద్దుచేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించాలని అదేవిధంగా బడ్జెట్ లో కేటాయింపులు సక్రమంగా విడుదల చేయాలని. సంవత్సరానికి 200 రోజులు పని దినాలను కల్పిస్తూ రోజు కూలీ 600 రూపాయలకు పెంచాలని,పనిముట్లు గడ్డపార,పార,తట్ట,గొడ్డలి లను కూలీలందరికీ ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 రూపాయలు వెంటనే అమలు పరచాలని,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విబిజీ రాంజీ చట్టాన్ని ఉపసంహరించుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శులు,భీమనబోయిన జంగయ్య, మద్దెల శంకరయ్య, మండల నాయకులు జక్కల అంజయ్య,చేగురి నరసింహ, యాదమ్మ,సుగుణమ్మ,మణెమ్మ,చంద్రయ్య, అనంత లక్ష్మీ, రాధమ్మ, ఎల్లమ్మ, బుచ్చమ్మ, కళమ్మ, అండాలు,లక్ష్మమ్మ,పద్మ, భారతమ్మ,సైదాబీ, మూర్తజా,షబానా,లతీపీ, అనురాధ,మల్లమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థాన ఆదాయానికి గండి కొడుతున్న వర్తక సంఘాన్ని రద్దు చేయాలి

**- కొండపై ఉన్న దుకాణాలకు వెంటనే టెండర్లు వేయాలి**

**- దేవాదాయ కమిషనర్ కి వినతి పత్రం ఇచ్చిన అన్నల్దాస్ వెంకటేష్**

**యాదగిరిగుట్ట మే 21( వార్త వేదిక సూర్య ) :** దేవస్థానానికి ఆర్థిక నష్టం కలగజేస్తున్న వర్తక సంఘాన్ని రద్దు చేయాలని, దేవస్థాన యాజమాన్యం తీరు మారేలా చర్యలు తీసుకోవాలని అన్నల్దాస్ వెంకటేశ్ అన్నారు. కొండపై పది దుకాణాలకు టెండర్లు వేస్తే దేవస్థానానికి సుమారు 30 కోట్ల ఆదాయం వచ్చే అవకాశాన్ని వర్తకులు అడ్డుకుంటున్నారు. కొండపైన కేవలం సెల్ ఫోన్, లగేజీ కౌంటర్ ఏడాది కాల పరిమితికి 2 కోట్ల 62 లక్షలు, దీపారాధన 11 నెలలకు 1 కోటి 10 లక్షలు ఆదాయం వస్తుంది. కొండపై వర్తక సంఘం పేరుతో కొనసాగుతున్న తాత్కాలిక దుకాణాలు టెండర్ గడువు ముగిసినప్పటికీ టెండర్లు నిర్వహించకుండా శాఖ అధికారులతో కుమ్మక్కై టెండర్లు వేయడం లేదు. దేవస్థానానికి ఏడాదికి 1కోటి 69 లక్షలు చెల్లించి, 10 తాత్కాలిక దుకాణాల కొనసాగింపును వెంటనే రద్దు చేయాలి. గతంలో కొండపై కొనసాగుతున్న 112 తాత్కాలిక దుకాణాలు ఒకప్పుడు టెండర్ల ద్వారా వర్తక సంఘంలో చేరి దేవస్థానం అధికారులతో కుమ్మక్కై రాజకీయ నాయకులు అధికారులు అండతో ఎదిగారు. వర్తక సంఘం పేరిట దుకాణాలను పెంచుతూ భక్తులను నిలువ దోపిడీ చేస్తున్నారు. దేవస్థానం దుకాణాలు వర్తక సంఘం పేరిట ఇతరులకు కొందరు అమ్ముకొని, కొందరు లీజుకి ఇచ్చుకొని 30 నుంచి 40 లక్షలు దండుకుంటున్నారు. ఈ విధంగా దేవస్థానానికి చెందాల్సిన ఆదాయాన్ని వర్తకులే పొందుతున్నారు. దేవస్థానంలో సెక్షన్ అధికారులతో కుమ్మక్కై గత కొన్నేళ్ల నుండి టెండర్లు కాకుండా రెన్యువల్ పేరుతో దుకాణాలను కొనసాగిస్తున్నారు. వర్తక సంఘం పేరుతో ఏనాడు టెండర్లు జరగకుండా దేవస్థానం రసీదులు పొందుతున్నారు. వర్తక వ్యాపారులు మధ్యతరగతి వాళ్ళమంటూ ప్రభుత్వ పెద్దలను, ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు, వర్తకుల్లో కొందరు 5 నుంచి 100 ఎకరాల భూస్వాములుగా కొనసాగుతున్నారు. యాదగిరిగుట్ట నిరుద్యోగులకు అవకాశాలు లేకుండా చేస్తూ దేవస్థానం ఆదాయానికి గండి కొడుతున్నారు అని అన్నారు.



# మహేశ్వరంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి



**మహేశ్వరం మే 21 వార్త వేదిక సూర్య :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్,ఆధ్వర్యంలో దివంగత మహానేత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ, 35 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, మాట్లాడుతూ ఆధునిక భారతానికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసం బతికిన మహానేత రాజీవ్ గాంధీ,ని వారి ఆశయాల కొరకు ప్రతి ఒక్క భారతీయుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ జావిద్, ఉప్పుగడ్డ సర్పంచ్ రాజు నాయక్, గంగారం సర్పంచ్ దేవేందర్ నాయక్, సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, పాండు నాయక్, శివగంగా ఆలయ కమిటీ డైరెక్టర్లు పోతర్ల తిరుపతయ్య యాదవ్, ఏపూరి సాయిలు, పేయ్యాల దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల ఉపాధ్యక్షులు మొహమ్మద్ జలాలుద్దీన్ ,కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్, 14 వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ములగాని అంజయ్య ముదిరాజ్, మహమ్మద్ ముస్తాక్ ఖాద్రీ, మమ్మద్ హుస్మాన్, మొహమ్మద్ జిబ్రాన్, కటికల మైసయ్య ముదిరాజ్, దుంపల ప్రకాష్, ఏపూరి నరసింహ, ముచ్చింతల శ్రీనివాస్, భాస్కర్ నాయక్, సురేష్ నాయక్, రవి నాయక్, పినమోని శ్రీకాంత్ ముదిరాజ్, శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

# సిరిగిరి పురం బీటీ రోడ్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం మే 21 వార్త వేదిక సూర్య :** మహేశ్వరం నుండి సిరిగిరిపురం గ్రామం వరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు సిఆర్ఆర్ నుండి మంజూరైన 60 లక్షలతో నిర్మిస్తున్న బిటి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రా రెడ్డి,మాట్లాడుతూ :- సిరిగిరిపురం గ్రామంలో చాలా రోజులుగా ఈ రోడ్డు కావాలని కోరిగ్గా ఉ ఒడిందని, కాంట్రాక్టర్ చాలా రోడ్లు కాంట్రాక్టు తీసుకోవడం వల్ల ఒక్కొక్క రోడ్డు వేస్తూ ఈ రోడ్ కి వచ్చే సరికి ఎన్నికల కోడ్ రావడంతో పనులు డిలే అయ్యిందన్నారు, గత రెండు సంవత్సరాలుగా ఎంతో ప్రయత్నం చేస్తూ అధికారులను సమన్వయం చేస్తూ వస్తే ఇప్పుడు సాధ్యమైందని, 2 సంవత్సరాలుగా ఏది అడిగిన చివరికి రోడ్ల రిపేర్లు అడిగిన రాష్ట్ర ప్రభుత్వం హ్యం లో పెట్టమని అంటున్నారని, అలాగే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పనులు వివిధ కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా ఒకే కాంట్రాక్టర్ కు ఇస్తే పనులు ఎప్పుడు పూర్తిచేస్తారని, ప్రతిదాంట్లో రాజకీయ కోణంలో ఆలోచించకు ండా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పని చేయాలన్నారు, శ్రీశైలం హైవే చంద్రన్ గుట్ట నుండి తుక్కుగుడా వరకు 84 కోట్లు మంజూరయ్యవని, తుక్కుగుడా నుండి ఇంకా ముందుకు ఇప్పుడున్న రోడ్ కు రెండింతల రోడ్ వైనడింగ్ చేయాలన్నారు, ఫ్యచర్ సిటీ రోడ్ అడ్డం పెట్టుకుని శ్రీశైలం రోడ్డును అటకెక్కించే ప్రయత్నం చేస్తున్నారు, ఫ్యచర్ సిటీ కి గ్రీన్ ఫీల్డ్ రోడ్డు ఎంత అవసరమో శ్రీశైలం హైవే మాకు అంత అవసరమన్నారు.. ఈ కార్యక్రమంలో

సిరిగిరి పురం సర్పంచ్ కృష్ణవేణి శ్రీను, మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ డి వెంకటేశ్వర్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ పోతర్ల అంబయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్, ఐ నర్సింహ గౌడ్, వెంకటేష్ యాదవ్, వెంకట్ రాజిరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, పిఏసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, ఉప సర్పంచ్ తడకల నాగరాణి మహేష్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ నర్సింహ, వార్డు సభ్యులు ఆవ జంగమ్మ బీరప్ప, బండ స్వప్న నర్సింహ,కౌలోజి సత్యనారాయణ, గండికోట ఈదయ్య, గండికోట బాబు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# హర్షగూడలో నీటి కష్టాలను పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు

**సింగిల్ ఫేస్ మోటార్లు తీసుకెళ్లి నెల రోజులు అవుతున్నా పత్తలేని జిహెచ్ఎంసి అధికారులు**

**హర్షగూడ గ్రామ ప్రజలు నీటి ఇబ్బంది పడుతున్న కనికరం లేని జిహెచ్ఎంసి అధికారులు**

**హర్షగూడ గ్రామంలో వెంటనే సింగల్ ఫేస్ మోటార్లు బిగించి వాటర్ సమస్య లేకుండా చేయాలి**

**గ్రామంలో వాటర్ సమస్య లేకుండా చేయాలి హర్షగూడ బిజెపి సీనియర్ నాయకులు రవి నాయక్**

**మహేశ్వరం మే 21, వార్త వేదిక సూర్య :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మంఖల్ జిహెచ్ఎంసి పరిధి హర్షగూడ గ్రామంలో వేసవికాలంలో మండుటెండలో నీటికి ఇబ్బంది పడుతున్న జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోవడంలేదని హర్షగూడ బిజెపి సీనియర్ నాయకులు రవి నాయక్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలరోజుల కిందట ప్రభుత్వం ఏర్పాటు చేసిన సింగిల్ ఫేస్ బోర్లు రిపేరు చేయిస్తామని తీసుకెళ్లిన జిహెచ్ఎంసి అధికారులు నెల రోజులు దాటుతున్న ఇప్పటివరకు బోర్లు రిపేర్ చేయించి తీసుకొచ్చి ఫిటింగ్ చేయలేదని వాటర్ లేక ఎండాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న జిహెచ్ఎంసి అధికారులకు కనికరం లేకుండా పోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నెలరోజుల నుండి వాటర్ లేకుండా ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారు కనీసం జిహెచ్ఎంసి అధికారులు అర్థం చేసుకోకపోవడం బాధాకరంగా ఉందని ఆయన అన్నారు. అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందని కనీసం వాటర్ సమస్య కూడా జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే జిహెచ్ఎంసి అధికారులు కమిషనర్ స్పందించి సమస్యలను పరిష్కారం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని రవి నాయక్ హెచ్చరించారు. అధికారులు నిద్రపోతున్నారా లేక ప్రజల సమస్యలు పట్టించుకోకపోవడం పట్ల ఆగ్రో



వ్యక్తం చేస్తూ నెలరోజుల నుండి అధికారులు వాటర్ సమస్యను పరిష్కారం చేయకపోతే అనేక సమస్యలను ఎలా పరిష్కారం చేస్తారని ఆయన ప్రశ్నించారు. మున్సిపల్ నుండి జిహెచ్ఎంసి మారిన తర్వాత ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పట్టించుకునే నాధుడే లేకున్నా పోయాడని మున్సిపల్ ఉన్నప్పుడు కనీసం కౌన్సిలర్ ని అక్కడ ఉన్న అధికారులను అడిగి పనిచేయుచుకునే పరిస్థితి ఉండేది ఇప్పుడు అక్కడ అధికారులు లేరు ఎవరిని అడగాలో తెలియదు శంషాబాద్ జిహెచ్ఎంసి కార్యాలయానికి వెళ్లి అడిగే పరిస్థితుల ప్రజలు అడగలేని పరిస్థితి ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని రవి నాయక్ కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన అన్నారు.

యాదాద్రి భువనగిరి వార్త వేదిక సూర్య || యాదాద్రి భువనగిరి శుక్రవారం, మే 22, 2026 ||
సంపుటి : 1 సంచిక : 355

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం



**మోత్కూరు, మే 21 ( వార్త వేదిక సూర్య):** భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ అన్నారు. గురువారం రాజీవ్ గాంధీ 35వ, వర్ధంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామచంద్రు మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం రాజీవ్ గాంధీ కృషి చేశారన్నారు ఆయన ప్రధాని హాయంలో దేశంలో యువతకు ఉపయోగపడే కంప్యూటర్ టెక్నాలజీ విప్లవ మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు. పేద ప్రజల కోసం నిరంతరం మరి తపించిన రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, గ్రంథాలయం చైర్మెన్ కోమటి మత్స్యగిరి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దం నాగార్జున రెడ్డి, పల్లె బిక్షం ,బందెల రవి , పల్లపు సమ్మయ్య,పాలోజు శేఖరాచారి, కురుమిళ్ళ రాములు, జంగ నాగయ్య, తాళ్లపల్లి స్వామి, కొండ అనిల్, కనుక రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



**మోత్కూరు, మే 21 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని ముషిపట్ల గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు గురువారం ఎంపీఓ పైళ్ల జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ఉపసర్పంచ్ నోముల అంజయ్య, పంచాయతీ కార్యదర్శి శోభన్, సీనియర్ మేట్ బుశిపాక మత్స్యగిరి, గ్రామ పంచాయతీ సిబ్బంది వేముల సుదర్శన్, ఉపాధి హామీ కూలీలు కేమెడీ సైదులు, సుదర్శన్ రెడ్డి,శంకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శంకరమ్మకు ఆత్మీయ సన్మానం



**మోత్కూరు, మే 21 ( వార్త వేదిక సూర్య):** తెలంగాణ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి మాతృమూర్తి శంకరమ్మ గురువారం హైదరాబాద్ లోని బుద్ధ భవన్ లో తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ గా బాధ్యతలు స్వీకరించారు.ఆమె బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు వంగాల సత్యనారాయణ ఆధ్వర్యంలో బుద్ధ భవన్ కార్యాలయంలో శంకరమ్మను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పొడిచేడు ఉపసర్పంచ్ బండ లింగయ్య, మాజీ ఉప సర్పంచ్ తప్పే వెంకటేశం, వార్డు సభ్యులు నల్ల రామనర్సయ్య, మండల కాంగ్రెస్ నాయకులు బీసు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.






# భుజాన ప్రజా సమస్యలు..

**మోటకొండూరు, మే 21 (వార్త వేధిక సూర్య ):**

పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు నిరసనగా ఆలేరు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట పట్టణం నుండి మోటకొండూరు మండలం వరకు భారీ సైకిల్ యాత్ర చేపట్టారు. సామాన్య ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా తనదైన శైలిలో ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి అందరి దృష్టిని ఆకర్షించారు.

**॥ ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన ॥**

సైకిల్ యాత్ర అనంతరం మోటకొండూరు మండలంలో ఎమ్మెల్యే ఐలయ్య గారు సుడిగాలి పర్యటన చేశారు. ఐలన్న మార్క్ శైలిలో ప్రజా





సమస్యలపై సమీక్ష నిర్వహించారు. మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అన్నదాతల కష్టానికి తగిన గౌరవం దక్కేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

**॥ కార్యాలయాల నిర్మాణ పనుల నాణ్యతపై నిఘా ॥**

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మండల ప్రజా పరిషత్ కార్యాలయం మరియు తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతో పాటు, గడువులోగా వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు.



అనంతరం మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

**॥ రాజీవ్ గాంధీ వర్ధంతి నివాళులు ॥**

భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మోటకొండూరు మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి అంజలి ఘటించారు. ఆధునిక భారతదేశ సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీ వేసిన పునాదులను, దేశానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

**॥ జర్నలిస్టుల ప్రశ్నకు స్పందన - 9 నెలల్లో రోడ్డు పూర్తి ॥**

ఈ పర్యటనలో భాగంగా కాటేపల్లి నుండి మోటకొండూరు వరకు పూర్తిగా దెబ్బతిన్న ఆర్ అండ్ బి రోడ్డు పనులను పూర్తి చేయాలని స్థానిక విలేకరులు ఎమ్మెల్యే ని ప్రశ్నించగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత, ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడి, రాబోయే 9 నెలల కాలంలో ఈ రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజల రవాణా కష్టాలను తీరుస్తామని సభాముఖంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు నిధులు విడుదల చేయాలని మందకృష్ణకు వినతి

**మోత్కూరు, మే 21 ( వార్త వేదిక సూర్య ):** దళిత సంక్షేమానికి ఆర్థిక సహాయం అందించేందుకు గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హాయంలో ఒక్కొక్క లబ్ధిదారునికి 10 లక్షల రూపాయలను దళిత బంధు పథకం క్రింద విడుదల చేసిందని, ఈ నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీజింగ్ పెట్టి నిధుల విడుదలకు ఆటంకం కలిగిస్తుందని ఓయు జేఏసీ విద్యార్థి నేత డాక్టర్ బుషిపాక గణేష్ ఆధ్వర్యంలో మోత్కూరు, అడ్డగూడూరు మండలాల దళిత బంధు లబ్ధిదారులు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు,పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ దృష్టికి తెచ్చారు. గురువారం ఈ మేరకు మోత్కూరు అడ్డగూడూరు మండలాల చెందిన దళిత బంధు లబ్ధిదారులతో కలిసి కృష్ణ మాదిగకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఓయుజేఏసీ,నేత, దళిత బంధు లబ్ధిదారుడు బుషిపాక గణేష్ మాదిగ మాట్లాడుతూ ఈ దళిత బంధు నిధుల విషయంపై గత ఏడాది జనవరి 28న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఎండి రెండో విడత దళిత బంధం నిధులను గ్రౌండింగ్ పూర్తి చేసి లబ్ధిదారులకు నిధులు విడుదల చేయాలని అన్ని జిల్లా కలెక్టర్లకు ఆర్డినెన్స్ జారీ చేశారని తెలిపారు. ఈ నిధులను కొన్ని జిల్లాలను కలెక్టర్ సక్రమంగా ఆర్డినెన్స్ అమలు చేశారని, మరి కొన్ని జిల్లాలలో అమలు చేయడం లేదని, అందులో భాగంగా యాదాద్రి జిల్లా కలెక్టర్, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ రెండున్నర సంవత్సరాల నుంచి ఈ నిధులను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దళిత బంధు నిధులను విడుదల చేసేలా ప్రత్యేక తీసుకోవాలని మందకృష్ణ మాదిగను కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు మోత్కూరు అడ్డగూడూరు లబ్ధిదారులు బాలెంల నరేందర్, జిల్లా శివాజీ, చెడే సైదులు, జక్కుల గిరిబాబు,బుషిపాక సంజీవ,బండి వెంకటేష్, శ్రీరాములు,ప్రదీప్,కొండ ప్రభు, నాగరాజు,నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



# మహేశ్వరం నూతన ఎంపీడీవో శారదమకు సన్మానం

**మహేశ్వరం మే 21 వార్త వేదిక సూర్య :**మహేశ్వరం మండల్ నూతన ఎంపీడీవో గా పదోన్నతి పొందినటువంటి శారదమ్మ, ని కోళ్ళపడకల్ గ్రామ సర్పంచ్ గా మొట్ట మొదటిసారి మన గ్రామం తరపున కలవడం చాలా సంతోషంగా భావిస్తున్నాను, అలాగే మన కోళ్లపడకల్ గ్రామానికి రావలసినటువంటి నిధులను సకలములో అందిస్తూ, కోళ్ల పడకల్ గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోయే విధంగా కోళ్లపడకల్ సర్పంచ్,కి, ఉప సర్పంచ్,కి పాలకవర్గ సభ్యులకు సహకరించవలసిందిగా ఎంపీడీవో మేడం,ని కోరడం జరిగింది,అలాగే వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ మన గ్రామానికి కావలసినటువంటి నిధులను సమకూర్చామని హామీ ఇచ్చినందుకు మన కోళ్ల పడకల్ గ్రామం తరపున వారికి స్వాగతం సుస్వాగతం తెలియజేస్తూ,హార్దిక శు భాకాంక్షలు తెలియజేశారు,



# సుప్రీంకోర్టు తీర్పు పట్ల హర్షం



**మోత్కూరు 21 వార్త (వేదిక సూర్య):** జనగణనలో కులగణన చేపట్టాలని సుప్రీంకోర్టు తీర్పు పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి హర్షం వ్యక్తం చేసింది. గురువారం ఈ మేరకు మోత్కూరు లో స్థానిక శ్రీకాంతాచారి చౌరస్తా వద్ద బీసీ నాయకులతో ఆ సమితి నాయకులు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన కులాలు విద్యా, ఉద్యోగ ,ఆర్థిక సామాజిక అభివృద్ధికి చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి ఈ లెక్కలు అవసరమన్నారు. ఏ కులం ఏ రంగంలో వెనుకబడి ఉందో దాని అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకునే నిర్ణయాలకు కులాల లెక్కలు చాలా అవసరమని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, పట్టణ అధ్యక్షులు నిలిగోండ మత్స్యగిరి, గ్రంథాలయం చైర్మెన్ కోమటి మత్స్యగిరి, స్థానిక నాయకులు బయ్యని రాజు, చిలకమర్రి బాబుచారి, నల్ల నాగయ్య, మర్రి ఆనందం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.,






Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**